ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
శుక్రవారం 05, జనవరి 2024 16 పేజీలు

## ప్రజల సమస్యల పరిష్కారంలో వార్తకు ప్రత్యేక స్థానం

### - నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



16వ పేజీలో...



2 లో..

## పరీక్షలకు సిద్ధమవుతున్న.. విద్యార్థులు

**కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు**
**అల్పాహారం అందించేందుకు ఆదేశాలు**
**అభ్యాస దీపికల పంపిణీకి చర్యలు**

ఖమ్మం, ఎడ్యుకేషన్ ప్రభాతవార్త
ప్రభుత్వం పదవ తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించడంతో విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. మార్చి 18 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈసారి ఏడు పేపర్లను నిర్వహించేందుకు ఎస్ఎస్‌సి బోర్డు టైం టేబుల్‌ను నిర్ణయించిన సంగతి తెలిసిందే. పరీక్షల సమయం సమీపిస్తుండడంతో విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సిలబస్‌ను పూర్తి గావించి రివిజన్ చేస్తున్నారు. స్లిప్ టెస్ట్‌లను నిర్వహిస్తూ విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా కొనసాగడంతో సిలబస్‌ను కూడా అనుకున్న సమయానికి పూర్తిగావించారు. మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు





### నాడు భద్రాచలం ఏఎస్పీలు.. నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లా

## పోలీస్ బాస్‌లు

**భద్రాచలం వాసుల్లో వెల్లువెత్తుతున్న హర్షాతిరేకాలు**
**గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపిన ఇద్దరు ఐపీఎస్‌లు**
**శాంతి భద్రతల రక్షణలో ప్రత్యేక మార్క్**

**సునీల్‌దత్, రోహిత్‌రాజ్‌లు భద్రాద్రి వాసులకు సుపరిచితులు**

భద్రాచలం, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం సాయంత్రం జారీ చేసిన ఐపీఎస్‌ల బదిలీల ఉత్తర్వుల్లో ఖమ్మం జిల్లా సీపీగా సునీల్‌దత్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీగా బీ.రోహిత్‌రాజ్‌లను నియమించిన విషయం విధితమే. అయితే వీరిద్దరూ కూడా గతంలో భద్రాచలం ఏఎస్పీలుగా విధులు నిర్వర్తించిన వారే. వీరు ఇరువురు భద్రాచలం

2 లో..

## సర్కార్ జోలికొస్తే ... అట్లుంటది మరి?

**ఎస్పి బదిలీ వెనుక ఆసక్తికర నేపథ్యం**
**ఓ ఎస్ఐ వ్యవహారమే కారణమా**
**బిఆర్ఎస్‌లో డబ్బులిచ్చి వచ్చిన కొందరిపై నిఘా**




2 లో..

అశ్వారావుపేట-ప్రభాతవార్త
భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్‌పి డాక్టర్ వినీత్ ఆకస్మిక బదిలీ వెనుక రాజకీయ కారణాలున్నట్లు గుసగుసలు గుప్పుమంటున్నాయి. అశ్వారావుపేట అసెంబ్లీ



## జిల్లాకు సమాచార శాఖ ఏ.డి ఆఫీస్ మంజూరు

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

16లో...



## పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి..)

కృషి చేస్తున్నారు. ఫిబ్రవరిలో మొదటి, రెండవ ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. సిలబస్ పూర్తికావడంతో నిత్యం పరీక్షలను నిర్వహిస్తూ మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. నవంబర్ మొదటి వారంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. ముందుగా రోజు పాఠశాల సమయం ప్రారంభానికి ముందు గంట సేపు ప్రత్యేక తరగతులను నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్ మొదటి వారంలో రెండు పూటలా ప్రత్యేక తరగతులు కొనసాగిసు _న్నారు. సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తరువాత మరో గంట సేపు తరగతులు కొనసాగుతున్నాయి. ఈ విద్యా సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాను అగ్రభాగంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు, అధికారులు కృషి చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో ప్రత్యేక తరగతుల్లో భాగంగా అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతుల్లో భాగంగా విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కెజిబివి, మోడల్ స్కూళ్లలో నిత్యం అల్పాహారం అందిస్తున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మాత్రం కేవలం ప్రత్యేక తరగతుల నిర్వహణ సమయంలో మాత్రమే అల్పాహారం అందిస్తారు. ఇదిలా ఉండగా ఉత్తమ ఫలితాల సాధనలో భాగంగా అభ్యాస దీపికలను కూడా అధికారులు అందుబాటులో ఉంచారు. గత కొంత కాలంగా 100 శాతం ఫలితాలు సాధించే లక్ష్యంగా అభ్యాస దీపికలను అందజేస్తున్న సంగతి తెలిసిందే. ఎస్‌సిఈఆర్‌టి ఆధ్వర్యంలో సబ్జెక్టు నిపుణులతో అభా ్యస దీపికలను తయారు చేయించారు. సాంఘిక శాస్త్రం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, గణిత శాస్త్రాలకు సంబంధించిన అభ్యాస దీపికలను విద్యార్థులకు అందజేసేందుకు అధికారులు సిద్ధం చేశారు. పలు పాఠశాలల్లో పంపిణీ కూడా చేస్తున్నారు. ఈ అభ్యాస దీపికలను ఆంగ్లం, ఉర్దూ, తెలుగు మాధ్యమాల్లో ముద్రించి పంపిణీ చేస్తున్నారు. వివిధ రూపాల్లో ప్రశ్నలు, జవాబులను రూపొందించి అభ్యాస దీపికలను తయారు చేశారు. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించేందుకు పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ఈ అభ్యాస దీపికలు ఎంతగానో దోహదపడనున్నాయి. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల విషయంలో ప్రత్యేక చొరవ చూపుతూ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను అందజేస్తూ ప్రోత్సహిస్తుంది. దీంతో వెనుకబడిన విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. కాగా 2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం 11 పేపర్లను ఆరు పేపర్లకు కుదించిన సంగతి తెలిసిందే. ఒకటే రోజు భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పరీక్షలను వెంట వెంటనే నిర్వహించారు. దీంతో విద్యార్థులు నష్టపోయారు. ఎక్కువ శాతం మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఈ క్రమంలో దూర దృష్టితో అధికారులు ఆలోచించి సామాన్యశాస్త్రం పేపర్‌ను రెండు రోజులు వేర్వేరుగా నిర్వహించాలని నిర్ణయించడంతో ఈ విద్యా సంవత్సరం ఏడు పేపర్లతో పరీక్షలు నిర్వహించేందుకు బోర్డు అధికారులు సమాయాత్తమవుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఒక వైపు ఉపాధ్యాయులు, మరో వైపు విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతూ ఆశించిన ఫలితాలు సాధించే దిశగా ముందుకు సాగుతున్నారు.

## నాడు భద్రాచలం ఏఎస్పీలు .. నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీసు బాస్‌లు

(మొదటి పేజీ తరువాయి..)

పట్టణ వాసులకు సుపరిచితమే. భద్రాచలం ఏఎస్పీగా విధులు నిర్వర్తించి ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీసు బాసులుగా నియమింపబడడంతో భద్రాచలం పట్టణ ప్రముఖులు, పట్టణ వాసులు హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం ఏజెన్సీ మావోయిస్టు కదలికలను అణచివేతలో ఇరువురు సఫలీకృతులయ్యారు. అదేవిధంగా ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి నిషేధిత గంజాయి స్మగ్లర్లు భద్రాచలం మీదుగానే గంజాయిని తరలిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఏఎస్పీలుగా పనిచేసిన ఈ ఇరువురు ఐపీఎస్‌లు గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపి, గంజాయి స్మగర్ల ఎత్తులకు పై ఎత్తులు వేసి గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయడంలో తమదైన మార్క్‌ను వేశారు. అదేవిధంగా చర్ల మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో పోలీసు బేస్ క్యాంపులు ఏర్పాటు చేయడం, ఆదివాసీ ప్రజలను ఆపరేషన్ చేయూత ద్వారా ఉత్తేజపరచడం, వారికి వైద్య, మౌళిక సదుపాయాలు కల్పించడం లాంటివి నిర్వహించి ఆదివాసీల మన్ననలను పొందారు. వీరి పనితీరుకు ఎంతో మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి పోయారంటే అతిశయోక్తి కలుగకమానదు. అదేవిధంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే అతి ప్రధాన ఘట్టాలైన ముక్కోటి ఏకాదశి, శ్రీరామనవమి వేడుకలు విజయవంతం చేయడంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చేయడంలో సఫలీకృతులయ్యారు.

**-ఇరువురి ఐపీఎస్‌ల వివరాలు ఇలా ..**

2014 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సునీల్‌దత్ ప్రస్తుతం హైద్రాబాద్ సిటీ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో భద్రాచలం ఏఎస్పీగా, భద్రాద్రికొత్తగూడెం ఎస్పీగా పనిచేశారు. గతేడాది హైద్రాబాద్ డీసీపీగా వెళ్ళారు. ఖమ్మం సీపీగా త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు. అదేవిధంగా 2018వ బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి రోహిత్‌రాజ్ 2020లో ఇదే జిల్లాలో శిక్షణ పూర్తిచేసుకున్నారు.

కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం ఏఎస్పీగాను పనిచేశారు. భద్రాచలం నుండి బదిలీ అయిన తరువాత గ్రేహౌండ్స్ శిక్షణకు వెళ్ళారు. ప్రస్తుతం హైద్రాబాద్ సిటీ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా విధులు నిర్వర్తిస్తున్న రోహిత్‌రాజ్ కొత్తగూడెం ఎస్పీగా నియమితులయ్యారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీసు బాసులు తమ బాధ్యతలను ప్రజల మన్ననలు పొందేలా నిర్వర్తించి తమ మార్క్‌ను చూపిస్తారని ఉమ్మడి జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా ఇరువురు ఐపీఎస్‌లకు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు

### మానవత్వం చాటుకున్న బాలు చారిట్రబుల్ ట్రస్ట్

**ఖమ్మం, జనవరి 4, ప్రభాతవార్త ః**

ఖమ్మం నగరంలోని ప్రకాష్‌నగర్‌లో గురువారం భిక్షాటన చేసే వృద్దుడు అకాల మరణం చెందాడు. మృతుడికి రక్తసంబంధికులు ఎ్వరు లేక పోవడంతో ప్రకాష్‌నగర్ వైకుంఠదామంలో బాలు చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. అనేక సేవా కార్యక్రమాలలో తమ వంతు చేయూతను అందిస్తున్న బాలు చారిట్రబుల్ ట్రస్ట్, తాజాగా అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించి అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఈ అంత్యక్రియల్లో కటికాపరి జాంబవంతుడు సొసైటీ సభ్యులు, పంది వేణు కె సైదులు, పడిశాల వీరస్వామి, కె కాశయ్య, గట్టికొండ చుక్కయ్య పాల్గొన్నారు.

## కిరాయి ఇంట్లో ఉన్నా కూడా గృహజ్యోతి పథకానికి అర్హులే : జిల్లా కలెక్టర్ వెల్లడి

**ఖమ్మం,జనవరి 4, ప్రభాతవార్త ః**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గృహజ్యోతి స్కీం కింద ధరఖాస్తులను గృహ వినియోగదారుల నుంచి స్వీకరించడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలపారు. గృహజ్యోతి పథకానికి కిరాయి ఇంట్లో ఉన్న వారు కూడా అర్హులేనని ఆయన అన్నారు. కిరాయి ఇంట్లో ఉంటున్న వారు, తాము కిరాయి ఉంటున్న ఇంటి కరెంట్ మీటర్ సర్వీస్ నెంబర్, ఇంటి యజమాని పేరున ఉన్నా గాని దరఖాస్తు నందు గల గృహజ్యోతి కాలమ్ క్రింద విద్యుత్ మీటర్ 8 అంకల యుఎస్ సర్వీస్ నెంబర్‌ను నెలసరి విద్యుత్ వినియోగాన్ని తెలిపారు. గృహజ్యోతి పథకానికి సంబంధించి ఎటువంటి సందేహాలున్న ప్రజాపాలన కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నందు గల విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం ఈవో రజనికుమారి ఆదేశాల మేరకు సువర్ణ పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. అమ్మవారికి హారతి, మంత్ర పుష్ప నివేదన, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు సందుపట్ల శ్రీనివాసరెడ్డి, గంధం వెంగళరావు, చైర్మన్ మహిపతి రామలింగం పాల్గొన్నారు.

## సర్కార్ జోలికొస్తే అట్లుంటది మరి?

(మొదటి పేజీ తరువాయి..)

నియోజకవర్గంలో పనిచేసిన ఓ ఎస్ఐ వ్యవహారమే ఇంతదాకా తెచ్చినట్లు చెబుతున్నారు. సర్కార్ పెద్దల మాట కూడా వినకుండా తన విధికే ప్రాధాన్యమిచ్చినందుకు ఇలా జరిగిందంటున్నారు. విషయానికి వస్తే మొన్నటి ఎన్నికల్లో సదరు ఎస్ఐ నాటి బిఆర్ఎస్ కి వ్యతిరేకంగా పనిచేశారనే విమర్శ ఉన్నది. ఇందులో వాస్తవాలేంటో ఖచ్చితంగా ఎవ్వరూ చెప్పలేరు. ఎందుకంటే ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా బహిరంగంగా ఆ పని చేయరు. ఒకవేళ చేసినా పైకి కనిపించదు. అందునా పోలీస్ డిపార్ట్‌మెంట్ క్రమశిక్షణ మనకు తెలియంది కాదు. అలా అని ఈ ఆరోపణలు నిజం కాదని అనడానికీ అవకాశం ఉండదు. పాప పుణ్యాలు భగవంతుడిమీదే పెట్టేసి చర్చించుకుందాం. సరే ఏదైతేనేం నీలాపనిందలో నిజాలో మొత్తానికి ఆ ఎస్‌హెచ్‌ఓ ఉన్నతాధికారుల లిస్టులో పడ్డారు. శాఖాపరమైన ఎటాచ్‌మెంట్లు గట్రా క్రమశిక్షణా చర్యలు మొదలయ్యాయి. ఆయన అదృష్టం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. దీంతో ఉన్నతాధికారుల చర్యలకు అవరోధాలేర్పడ్డాయి. స్వయానా ఓ నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధి ఫోన్‌చేసి ఆ ఎటాచ్‌మెంట్ ఆపమన్నారట. పెద్దసార్ వినలేదు. మామాటే లెక్కలేదా అంటూ విషయాన్ని ఇంకా పైస్థాయికి తీసుకువెళ్ళారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా..,ఓ అమాత్యులు జోక్యం చేసుకున్నారు. దెబ్బకి బదిలీ ఆర్డర్లు ఊడిపడ్డాయట. ఆ ఎస్ఐ కాంగ్రెస్‌కి పనిచేశారా అంటే అదీ చెప్పడం కష్టం. అలా అని నిజాయితీగా ఉన్నారా అంటే దీన్ని ధృవీకరించే ఆధారం ఉండదు. ఈ కారణాలే ఎస్‌పి బదిలీకా కారణమనడానికి పార్టీ శ్రేణులే సోర్స్. అందువల్ల ఇవన్నీ వాస్తవాలైతే కనుక "సర్కార్ దెబ్బ అట్లుంటది మరి".

డబ్బులిచ్చి పోస్టులు తెచ్చుకున్నవారిపై నిఘా :

గత ప్రభుత్వ హయాంలో ఎవరెక్కువ డబ్బులిస్తే వాళ్ళకే కీలక పోస్టింగులనే అపప్రదని మోశారు వాళ్ళు. ఇందులో పోలీస్-రెవెన్యూ-మండలపరిషత్ వంటి పలు ప్రధాన ప్రభుత్వ శాఖలున్నాయి. కాగా అలా పోస్టులు తెచ్చుకుని ఇప్పటికీ మాజీలకు విధేయులుగా లోలోన పనిచేస్తున్న కొందరు అధికారులపై ఉన్నతస్థాయిలో నిఘా ఉన్నది. ఆర్‌అండ్‌బి-ఇరిగేషన్ విభాగాల్లో పోయిన ప్రభుత్వంలో టెండర్ విధానానికి తలదీపం పెట్టి, తమకు నచ్చినవారికే మేలుజరిగేలా నిబంధనలను మార్చడం, ముందుగానే అడ్వాన్సులు పుచ్చుకుని కేటాయింపులు చేయడం వంటి తుంటరి చర్యలపై ఇప్పటికే ఒక నివేదిక అమాత్యులకు చేరినట్లు సమాచారం. ఓ మండలాభివృద్ధి అదికారి ఈరోజుకీ కాంగ్రెస్ అభీష్టానికి విరుద్ధంగా ఓ ప్రజాప్రతినిధిని నేరుగా ప్రోత్సహిస్తుండటం కూడా వివాదానికి కారణమవుతున్నది.

## ప్రజలకు ఇబ్బందులు కలగనీయొద్దు

### -అదనపు కలెక్టర్ రాంబాబు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



మండలంలోని సారపాక గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహిస్తున్న దరఖాస్తు కౌంటర్లను గురువారం అదనపు కలెక్టర్ రాంబాబు పరిశీలించారు. దరఖాస్తు ఫారంలను సిబ్బంది సమయం పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తు ఫారాలను పూర్తి చేయాలని సూచించారు. స్థానిక ప్రజలకు, సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని కార్యదర్శి మురళిని ఆదేశించారు. ముఖ్యంగా ప్రజల వద్ద ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డుతో పాటు, వారి యొక్క మొబైల్ నెంబర్‌ను తప్పకుండా ఎంట్రీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. దరఖాస్తు ఫారాల్లో ఎటువంటి కొట్టివేతలు దిద్దులు లేకుండా పూర్తి చేయాలని తెలి పారు. వారితోపాటు తహసిల్దార్ తిరుమల చారి, ఎంపీవో సునీల్ కుమార్, ఆర్ఐలు ముత్యం, నరసింహారవు తదితరులు పాల్గొన్నారు. గురు వారం సారపాక నుండి 4786 దరఖాస్తులు, అంజనాపురం 695 దరఖా స్తులు, లక్ష్మీపురం నుండి 849, మొత్తం 6330 దరఖాస్తులు స్వీకరించారు.

# పట్టణంలో మంత్రి తుమ్మల కృతజ్ఞత పర్యటన

### బిసి కాలనీ వాసులను కలిసిన తుమ్మల

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 4, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు తన విజయానికి కృషి చేసిన వ్యక్తులను వారి ఇంటికి వెళ్ళి స్వయంగా కలిసి కృతజ్ఞతలు చెప్పే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. గురువారం ఆయన రాపర్తినగర్‌లోని బిసి కాలనీలో నివాసముంటున్న ప్రముఖ పిల్లల డాక్టర్ కె.వి.కృష్ణారావు ఇంటికి తన పరివారంతో కలిసి వెళ్ళారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికలకు ముందు ఢిల్లీలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కలిసిన సమయంలో ఖమ్మం నుంచి పోటీ చేయాల్సిందిగా తుమ్మలకు విజ్ఞప్తి చేసిన దరిమిలా ఆ ప్రకారం ఖమ్మం అసెంబ్లీ బరి నుంచి ఆయన పోటీలో ఉన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన తుమ్మల పట్టణంలో పలువురును వ్యక్తిగతం కలిసి తన విజయానికి కృషి చేయాల్సిందిగా కోరారు. అందరూ కూడా తుమ్మల గెలుపునకు విశేషంగా పని చేశారు. దాంతో తుమ్మల నాగేశ్వరరావు 50వేల పైచిలుకు మెజారిటీ అఖండ విజయం సాధించారు. అనంతరం మంత్రివర్గంలో స్థానం పొందిన తుమ్మల తన గెలుపునకు పని చేసిన వారిని గుర్తుపెట్టుకొని ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఆ క్రమంలోనే గురువారం ఆయన బిసి కాలనీలో ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ కె.వి. కృష్ణారావు ఇంటికి వచ్చారు. మంత్రి తుమ్మలకు డాక్టర్ కృష్ణారావు దంపతులు ఘన స్వాగతం తెలిపారు. అలాగే కాలనీ



వాసులు సుమారు 200 నుంచి 250 మంది ప్రజలు డాక్టర్ కె.వి.కె ఇంటి వద్ద తుమ్మలను కలిసారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ పరిధిలోని ఐదు డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డంపింగ్ యార్డును తరలించాలని కోరారు. ఆ సమస్యను పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, డంపింగ్ యార్డు కచ్చితంగా జనవాసాలకు దూరంగా తరలిస్తామని, అది తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేకమంది పాల్గొన్నప్పటికి వారిపై కేసులు నమోదు కాలేదని, వారిని కూడా ఉద్యమకారులు గుర్తించి ప్రభుత్వ పథకాలను అందచేయాలని డాక్టర్ కె.వి.కె. మంత్రి తుమ్మల వద్ద ప్రస్తావించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ భూ కబ్జాలు, దందాలు, రౌడీలు లేని, వేదింపు లు లేని ప్రశాంత ఖమ్మం పట్టణా న్ని తయారు చేసుకుందామ న్నారు. ప్రశాంత తెలంగాణకు అందరూ సహకరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### మంత్రి తుమ్మల ఇంటికి వస్తారనుకోలేదు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనను గుర్తుపెట్టుకొని తన ఇంటికి కృతజ్ఞతలు తెలపడానికి వస్తారను తాను అనుకోలేదని డాక్టర్ కె.వి.కృష్ణారావు తెలిపారు. ఎన్నికల సమయంలో ఆటంకాలు, బెదిరింపులు ఎదురైనా వాటిని బేఖాతరు చేస్తూ తుమ్మల విజయానికి, అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశానన్నారు. ఒక వైపు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా, మరో వైపు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టి, ప్రజాసంఘాల చైర్మన్‌గా హృదయపూర్వకంగా కాంగ్రెస్ విజయంలో అందరం పాలు పంచుకున్నామన్నారు. తన ఇంటికి వచ్చిన మంత్రి తుమ్మలకు డాక్టర్ దంపతులు ప్రత్యేక దన్యవాదులు తెలిపారు. తుమ్మలను కలిసిన వారిలో వివిధ బిసి సంఘాల నాయకులు, మైనార్టి నాయకులు, పలువురు ఉద్యమకారులు, వ్యాపారులు, డాక్టర్లు, మెడికల్ రిప్రజెంటివ్స్, డంపింగ్ యార్డుల వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న డివిజన్ ప్రజలు , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలు మృతి

కామేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:

సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలు నాయక్ (73) గుండెపోటుతో మృతి చెందారు. లాలు మృతదేహం పై ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాంరెడ్డి శ్రీచరణ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులుగింజల నరసింహారెడ్డి, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, షేక్ ఫత్తే అహ్మద్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, జిల్లా బిసి సంఘం అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఎంపిటిసిలు రాంరెడ్డి జగన్నాధరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవెండ్ల రామకృష్ణ, సొసైటి డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, సర్పంచ్ అజ్మీరా అర్జున్, ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. లాలు నాయక్ మృతి తీరని లోటు అన్నారు. వారి సేవలు మరువలేనివని పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి







మనోధైర్యం కల్పించారు. నాయక్ కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామన్నారు. లాలు ఆశయ సాధనకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్, బిఆర్ఎస్ నేతలు అంతోటి అచ్చయ్య, అజ్మీరా రాందాసు, అజ్మీరా రాజు, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఏపూరి బ్రహ్మం, జిల్లా మహిళా నాయకురాలు ఏపూరి లతాదేవి, సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, బదావత్ శ్రీను, పివైఎల్ రాష్ట్ర నాయకులు ఎన్‌వి రాకేష్, సుజాతనగర్ కాంగ్రెస్ నాయకులు శేఖర్, టిడిపి జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, అజ్మీరా హరినాయక్, బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య, గుత్తా వెంకటేశ్వర్లు కూడాలాలు మృతదేహానికి నివాళ్లు అర్పించి సేవలను కొనియాడారు. అనంతరం కుటుంబీకులు, బంధువులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, గిరిజనులు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియలలో మాజీ ఎంపిపి లు జర్పల లక్ష్మణ్‌నాయక్, మాలోత్ సరిరాంనాయక్, మాజీ ఎంపిటిసి దొడ్డిగర్ల సుందరం, కాంగ్రెస్ నాయకులు కొర్రా రాములు, అజ్మీరా శివ, ఆలోత్ శివ, మాలోత్ బావుసింగ్, ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్‌కుమార్, వినోద్, ముక్తి సాంబశివరావు, తంగెళ్లపల్లి తిరుపతయ్య, బండి నరసింహారావు, అజ్మీరా పాపియా, చిగురు ప్రభాకర్, దీవెల రంగయ్య, అజ్మీర భాస్కర్, రవి, వినోద్, గ్రామపెద్దలు కోటగిరి రాము, ఏవో బి.తారాదేవి, ట్రాన్స్‌కో ఏడి కొర్రా హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

# సైద్ధాంతిక నిబద్ధత కలిగిన మహానేత కోటేశ్వరరావు

కొణిజర్ల, జనవరి04, ప్రభాతవార్త:

ముత్తనబోయిన కోటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీలో సైద్దాంతిక నిబద్దత కలిగిన గొప్ప వ్యక్తి అని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, ఎన్టీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని తీగలబంజర గ్రామంలో న్యూడెమోక్రసీ సీనియర్ నేత ముత్తనబోయిన కటోఏశ్వరరావు సంస్మరణ సభ గురువారం ఆ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి ఖాసిం అధ్యక్షతన జరిగింది. ఈ సభలో సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు యర్రా బాబు, బొంతు రాంబాబు, రాష్ట్ర నాయకులు తిర్మల్, అరుణోదయ సాంస్కృనకతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు నాగన్న, మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన అధ్యక్షురాలు ఝూన్సి పాల్గొని ప్రసంగిస్తూ మతోన్మాదం దేశానికి ప్రమాదకరంగా తయారైందని, మైనారిటీలు, మేధావులు, కవులు, రైతులపైన బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి నిర్భందిస్తుందని ఆరోపించారు. ఇటీవ జరిగిన ఎన్నికల ముందు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వాలు



మారినా ప్రజల మౌళిక వసతుల్లో మార్పు రాలేదన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నాయి తప్ప పేద ప్రజలకు ఒరిగిందేమి లేదని, ప్రభుత్వాలు సంస్కరణలు తీసుకొచ్చినప్పటికీ ప్రజల స్థితిగతులు మారడం లేదన్నారు. కాంగ్రేస్ పార్టీ మహిళలకు ఇచ్చిన ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం హామీ మేరకు మహిళల ప్రయాణానికి సరిపడినవన్ని బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ( లాల్‌మియా, ' స్వర్ణ సుబ్బారావు, తాతా సుధాకర్, ఎన్టీ జిల్లా నాయకులు గిరి, సబ్ డివిజన్ నాయకులు ఇస్లావత్ కృష్ణ, గుగులోతు బాబు, ఆంగోలు భాషా, రెంట గంగయ్య, మంగపతిరావు, పఠాన్ ఖాసింఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రిటైర్డ్ ఉపాధ్యాయుడు స్వామి జనార్దన్ మృతి





నేలకొండపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:

నేలకొండపల్లి గ్రామంకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు స్వామి జనార్దన్ (60) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు జనార్దన్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే గురువారం మృతుడు స్వామి జనార్దన్ భౌతికకాయంను వివిద ఉపాధ్యాయ సంఘాలకు చెందిన ఉపాధ్యాయులు, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, గ్రామ పెద్దలు సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు స్వామి జనార్దన్ కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్‌రాయపూడి నవీన్, మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, మండల పిఆర్‌టియు అధ్యక్ష,కార్యదర్శులు టి.రత్నకుమార్, టి.రమేష్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మానుకొండ దుర్గారావు, భవాని, రేపాల శ్రీనివాసరావు, హరిత, గురవయ్య, పి.జగన్నాధం, శ్రీనివాసరావు, రవికుమార్, రామారావు, కందిమళ్ళ గోపాలకృష్ణమూర్తి, గ్రామ పెద్దలు రాయపూడి శ్రీనివాసరావు, రాయపూడి నారాయణరావు, కొత్త వేణుబాబు, కందిమళ్ళ హరిబాబు, యర్రా నాగేశ్వరరావులు నివాళులు అర్పించారు.

# కామేపల్లి ప్రజా పాలన గ్రామ సభకు ఏర్పాట్లు పూర్తి





కామేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించనున్న ప్రజా పాలన గ్రామసభకు అన్ని ఏర్పాట్లను గురువారంసాయంత్రమే పూర్తి చేశారు. పంచాయతీ సర్పంచ్ అజ్మీర అర్జున్, పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ సారధ్యంలో సిబ్బంది ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగింది. అట్టిఏర్పాట్లను ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ చల్లూరి సుధాకర్ పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. గ్రామస్తులు సభకు హాజరై ఆరుగ్యారంటీ పథకాల ద్వారా ప్రయోజనం పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. సభస్థలిని శోభయామానంగా అలంకరించారు.






## అచ్యుతాపురంలో వాలీబాల్ టోర్నమెంట్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో సోయం నవీన్‌కుమార్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు జనవరి 13,14,15 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ చైర్మన్ సోయం కామరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చర్ల దుమ్ముగూడెం రెండు మండలాలకు స్థాయి టోర్నమెంట్‌కు ఈ నెల 10వ తేదీ లోపు తమ టీం పేర్లు నిర్వాహక కమిటీకి తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రథమ బహుమతి రూ.15,116, ద్వితీయ బహుమతి రూ.7,516లు, తృతీయ బహుమతి రూ.3,116లు, నాలుగవ బహుమతి రూ.2,516లు విజేతలకు అందివ్వనున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులు వివరాలకు 9505431700,6309358124 నెంబర్‌లకు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మారుతీ నర్సింగ్ కళాశాలలోని 47 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కళాశాలకు చెందిన 47 మంది విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకుని క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఒమెగా సూపర్ స్పెషాలిటీ హస్పిటల్, ఒమెగా గ్రూప్ ఆఫ్ హస్పిటల్స్ హైదరాబాద్‌లో ఎంపికైనట్లు డా.ఎస్.ఎల్.కాంతారావు, డా.సుబ్బారాజులు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. నర్సింగ్ వృత్తి పవిత్రమైందని, విధి నిర్వహణను బాధ్యతతో చేపట్టాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల నుండి అతిపేద కుటుంబం నుండి వచ్చామని తెలుపుతూ ఈ అవకాశం ఇచ్చిన కళాశాల యాజమాన్యం డా.ఎస్.ఎల్.కాంతారావు, డా.సుబ్బరాజు, అదేవిధంగా ఒమెగా హస్పిటల్స్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌కు 500 లీటర్లు వాటర్ ట్యాంక్ సహాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర, సారపాక వారి ఆధ్వర్యంలో రోటరీ వారు రెడ్డిపాలెం ఎంఎల్‌హెచ్‌పీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి శనివారం 500 లీటర్ల వాటర్ ట్యాంక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల ఉపసర్పంచ్ పాల్గొని ఐటీసీ రోటరీ క్లబ్ వారికి ధన్యవాదాలు చెపుతూ ఈ సదుపాయం హెల్త్ కేర్ వారి దిన చర్యలకు ఎంతగానో ఉపయోగకరమని ప్రశంసించారు. అదే విధంగా హెల్త్ కేర్ సిబ్బంది చాలా ఆనందం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో చెంగల్ రావు, యాగి చంద్రశేఖర్, నాగ మల్లేశ్వరరావు, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రస్తుత 2023-24 రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్ దాస్, సెక్రెటరీ కేవీఎస్ గోవిందరావు నిర్వహించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రోటరాక్ట్ సభ్యులు సబరిష్ పాల్గొన్నారు.

## పాయంకి ఘనస్వాగతం పలికిన జింకలగూడెం మైనారిటీలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారెంటీలకు సంబంధించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం బూర్గంపహాడ్, అంజనాపురం విచ్చేసిన సందర్భంగా మార్గం మధ్యలో వారిని బట్టా విజయ్ గాంధీ, జింకల గూడెం ఆర్మీ సభ్యులు షేక్ షరీఫ్, కాంగ్రెస్ శ్రేణులు సత్కరించి, పూలుజల్లులతో ఘన స్వాగతం పలికారు.

## విద్యార్థులకు ఇంటర్మీడియట్ పునాది లాంటిది

### -వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎస్ఐలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 30న జరిగిన ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా బూర్గంపహాడ్ జూనియర్ కళాశాల విదార్యర్థులకు భద్రాద్రి జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు సందీప్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు మొదటి బహుమతి సుశ్రిత, రెండవ బహుమతి మేఘన, మూడో బహుమతి సంజన గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను స్థానిక ఎస్ఐలు రాజ్‌కుమార్, నాగబిక్షం చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇంటర్మీడియట్ పునాది లాంటిదని, ఇంటర్‌లో ఎంతగా చదివితే, భవిష్యత్తు అంత అద్భుతంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు, జూదాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని, పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఒకటికి రెండు సార్లు చదివిన పాఠాలను మరోసారి చదువుతూ సమయాన్ని వృధా చేయకూడదని అన్నారు. విద్యార్థులతో ఎస్ఐ రాజకుమార్ తన ఇంటర్మీడియట్ రోజులు గుర్తు చేస్తూ ఆనాటి కష్టాన్ని తెలిపారు.

## బీపీఎల్ ఐటీసీలో శ్రీరామ అక్షింతల శోభాయాత్ర

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



గురువారం పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో బిపిఎల్ ఎంప్లాయిస్ కాలనీలో శ్రీరామ స్వర్ణ అక్షింతలు ఎంప్లాయిస్ కాలనీ, వాటర్ ట్యాంక్ వద్ద గల సత్సంగ కేంద్రం, అమ్మవారి సన్నిధిలో భక్తులు అందరూ కలిసి అక్షింతలకు ప్రత్యేకమైన పూజలు నిర్వహించి, అందరూ కంకణ ధారణ చేసి, కాషాయ జెండాలతో శ్రీరామ జయరామ జయ జయ రామ అంటూ ఎంప్లాయిస్ కాలనీ మొత్తం తిరిగి ఇంటి ఇంటికి వెళ్లి వారికి ఈ అక్షింతలు యొక్క ప్రత్యేకతను వివరిస్తూ, దానికి సంబంధించిన కరపత్రం, రాముడి చిత్రపటం, వితరణ చేసారు. జనవరి 22వ తేదీ అభిజిత్ లగ్నంలో అయోధ్యనందు బాల రాముడి విగ్రహా ప్రాణ ప్రతిష్ట అనంతరం ఇంటి వద్ద మనంమందరం ఏమి చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో దివ్య జీవన సంఘం సభ్యులు భద్రాచలం, బిపిఎల్, సారపాక శాఖ వారు, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర మండల ప్రముఖన పీసపాటి నాగభూషణ శాస్త్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్రహ్మణ్యం, అధిక సంఖ్యలో రామభక్తులు, మహిళా మూర్తులు, హనుమాన్ చాలీసా భక్త బృందం పాల్గొన్నారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సాయం

చర్ల ప్రభాతవార్త:

గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారు చర్ల మండలంలోని సింగసముద్రం గ్రామాలోని జీఎస్ఎస్ చైల్డ్ కేర్ సెంటర్‌లో ఉన్న 115 మంది విద్యార్థులకు చలికోట్లు, దుప్పట్లు, జంతికలు, పేస్టలు, బ్రష్‌లు, సబ్బులు, పెన్నులు, బొమ్మలు, తినుబండారాలు, గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఎమ్మార్వో చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్ల తహసిల్దార్ అనంత రామకృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ భరణి బాబు, సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠ భరితంగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు

### -ఖమ్మం, భద్రాచలం జట్లు గెలుపు

### -ఇరు జట్ల అభిమానుల కోలాహలం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతన్న 28వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో గురువారం జరిగిన పోటీల్లో ఖమ్మం జట్టు, చందు లెవెన్ భద్రాచలం జట్లు గెలుపొందాయి. ఉదయం జరిగిన మ్యాచ్ చేజింగ్ లెవెన్(పాల్వంచ), మాస్టర్స్ లెవెన్(ఖమ్మం) జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఖమ్మం జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. మాస్టర్స్ జట్టులోని టీఎస్ నారాయణ తేజ 8 ఫోర్‌ల సాయంతో 40 బంతుల్లో 62 పరుగుల, విశాల్ యాదవ్ 5 ఫోర్‌ల సాయంతో 34 బంతుల్లో 39 పరుగులు చేశారు. 175 పరుగులు విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన చేజింగ్ లెవెన్ పాల్వంచ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. ఈ జట్టులోని ప్రణయ్ 39 బంతుల్లో మూడు సిక్సులు, 7 ఫోర్ల సాయంతో 61 పరుగుల చేశాడు. ఈ మ్యాచ్‌లో మంచి ప్రతిభ కనబరిచిన విశాల్ యాదవ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును భద్రాచలం పట్టణ కూరగాయాల వ్యాపారి పసుపులేటి రామకృష్ణ అందజేశారు. మధ్యాహ్నం కుంట స్పోర్ట్స్ క్లబ్(ఛత్తీస్‌ఘడ్), చందు లెవెన్ భద్రాచలం జట్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. మ్యాచ్ ఆద్యంతం నువ్వా నేనా అన్నట్టు సాగింది. గ్రౌండ్‌లోని నలదిక్కులా ఇరుజట్ల అభిమానుల కేరింతల మధ్య, బాణాసంచా మోతాలతో ఫైనల్ మ్యాచ్‌ను తలపించే విధంగా జరిగింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన చందు లెవెన్ భద్రాచలం జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 148 పరుగులు సాధించారు. ఈ జట్టులోని సన్నీ రెండు సిక్సులు, 8 ఫోర్‌ల సాయంతో 27 బంతుల్లో 56 పరుగులు, ప్రైజ్ 25 బంతుల్లో 27 పరుగులు చేశారు. చివరకు చందులెవెన్ భద్రాచలం జట్టు ఒక్క పరుగు తేడాతో గెలిచింది. భద్రాచలం ఆటగాడు సన్నీకి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును భద్రాచలం నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కోశాధికారి కుంచాల సదానందం, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమ్ములూరి శ్రీనివాస్, గౌరవ సలహాదారులు న్యాయవాది పామరాజు తిరుమలరావు, ఎస్.కె.పాషా, చందు, సీతారామరాజు, సుంకర శేషుబాబు, సత్తిపండు, గోపి, లల్లు, భద్రాద్రి కప్ ఫౌండర్ ఎంఎస్‌కే మోహన్ రావు, వైన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు బాచినేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా మరణాలు సంబవించవద్దు

భద్రాచలం ప్రభాతవార్త:



మలేరియా ఎన్‌వీబీడీసీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని పర్యవేక్షకుల హెల్త్ అసిస్టెంట్ మంగ కార్యకర్తలకు, రక్త పరీక్ష చెయ్యు ల్యాబ్ టెక్నీషియన్ అందరికీ నెల వారి సమీక్షా, ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాటుఫారం గురించి సమగ్ర శిక్షన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని మలేరియా అధికారిని స్పందన అన్నారు. గురువారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 2024 జనవరి నుండి తప్పకుండా వైద్య ఆరోగ్య శాఖ తరపున మారుమూల గ్రామాలలో అందిస్తున్న ముఖ్యమైన మలేరియా నిర్మూలన కార్యక్రమం సక్రమంగా నిర్వహించడమే కాకుండా ఐహెచ్‌పీ పోర్టల్‌లో ఆన్లైన్ చెయ్యాలని, ఒక్క మలేరియా మరణం కూడా జరగకుండా అందరు మారుమూల గ్రామాలలో మంచి సేవలు అందించాలని చెప్పడం జరిగింది. మలేరియా నిర్మూలన, సహాయ మలేరియా అధికారి మాట్లాడుతూ.. 2024 నూతన సంవత్సరంలో ఉత్సాహంగా అందరం పనిచేసి మారుమూల గ్రామాలలో వైద్య సేవలు అందించాలని దిశ నిర్దేశం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి డాక్టర్ స్పందన, జిల్లా సహాయ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు, ఎస్‌యుఓస్ వెంకటేశ్వర్లు, లింగ్యా నాయక్, కుమార్, ఐడీఎస్‌పీ నుండి హరికిషన్, రంజిత్, ఎల్‌టీస్ ఎబినైజర్, లాలూలాల్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యాప్రమాణాలతో విద్యనందించాలి

గార్ల, జనవరి4 ప్రభాతవార్త:

విద్యార్థులకు మెరుగైన విద్యాప్రమా ణాలతో విద్యనందించాలని ప్యానల్ టీం ప్రదానోపాద్యాయులు జి.జంగు అన్నారు. గిరిజన సంక్షేమశాఖ జిల్లా ఉన్నతాధికారలు ఆదేశాల మేరకు ప్యానల్ టీం సభ్యులు గురువారం స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్బంగా పాఠశాల పరిసరాలను, తరగది గదులను, తరగతుల వారిగా విద్యానైపుణ్యాలను పరిశీలించి తగు సలహసూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఉపాద్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి బోధనపై పలు సూచనులు, సలహాలు చేశారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు విద్యాబోధన గావించాలన్నారు. తొలుత రికార్డులు పరిశీలన, పాఠశాల నిర్వహణపై టీం సంతృప్తం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టీం సభ్యులు స్వామి, శ్రీలత, వీరస్వామి, లక్ష్మీ, సరస్వతి, పూల్‌సింగ్, శ్రీనివాస్, పాఠశాల ప్రదానోపాద్యాయురాలు డి.కోటేశ్వరీ, తదితరులున్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

గార్ల, జనవరి4 ప్రభాతవార్త:



భార్యతో గొడవపడి భర్త ఇంట్లో నుండి వెళ్ళిపోయిన సంఘటన మండలంలో జరిగింది. ఎస్సై ఎన్.జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి తిర్లాపురం గ్రామానికి చెందిన తేజావత్ అమర్‌సింగ్ ఈనెల2న ఇంట్లో భార్యతో గొడవపడి ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్ళిపోయినట్లు, చట్టుప్రక్కల, సంబందిత బంధువులను విచారించిన ఆచూకి లభించలేదని భార్య ప్రియాంక ఫిర్యాదులో పేర్కోంటు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందించినట్లు తెలిపారు. కేస్‌నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నూతన వధువరూలాను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల, జనవరి4 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లా నర్సయ్య కుమార్తె సంధ్యరాణి వివాహ కార్యక్రమంలో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిధజగా పాల్గొన్నారు. సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల నాయకులతో కలిసి నూతన వధువరూలు సంధ్యరాణి నాగేంద్రబాబు,లను అక్షింతలు,పూలు వేసి కలకాలం సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఆశీర్వదించాలి. ఈకార్య క్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వర రావు, బాపనపల్లి సుందర్, పాల్య కిషన్, గుగులోత్ ఎనివాస్, మల్లిబాబు, షేక్ యాకూబ్‌పాష, అశోక్, గుగట్టు లెనిన్, ఏసేమల్ల రాజశేఖర్, భూక్య రాంసింగ్, శ్రీకాంత్, రాము, తదితరులున్నారు

## 6న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమావేశం

ఎర్రుపాలెం,జనవరి 4, ప్రభాతవార్త :

ఈ నెల 6న ఉదయం 10గంటలకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఎర్రుపాలెం మండలంలో పర్యటించనున్నారు. మామునూరుపేట చెరువు వద్ద ఎర్రుపాలెం మండలం ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమావేశం, అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సందర్బంగా మండల కాంగ్రెస్, టీడీపీ, వైఎస్ఆర్ టీపీ, సీపీఐ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సొసైటీ చైర్మన్ వైస్ చైర్మన్‌లు వివిధ అనుబంధ సంఘ నాయకులు బూత్ ఏజెంట్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జీలు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేంరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు.

## తొలిమెట్ట, ఉన్నతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

చర్ల ప్రభాతవార్త:

విద్యా శాకలో అమలు అవుతున్న తొలి మెట్టు, ఉన్నతి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజ శేఖర్ సూచించారు. మండలంలో తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాల పరిశీలనలో భాగంగా గురువారం మండలంలోని దోసిల్లపల్లి, సివలింగాపురం, లక్ష్మి కాలనీ, ఆనంద కాలనీ, జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల బోధనా ప్రక్రియలను, పిల్లల సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం మండలంలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలతో రిసోర్స్ పర్సన్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పర్యటనలో గుర్తించిన అంశాలను, ఇంకా తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. జిల్లా వ్యాప్తంగా గమనించిన కొన్ని ప్రత్యేక అంశాలను కూడా వివరించారు. ఈ సమావేశంలో మండల నోడల్ అధికారి పి.వి.రమణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయబాబు, బీసమ్మ, మంజుల, శ్రీనివాసరావు, సిఎస్ఎఫ్ సంస్థ నుండి మురళి, కార్తీక్, మండలంలోని సిఆర్‌పిలు, తొలిమెట్టు, ఉన్నతి రిసోర్స్ పర్సన్ పాల్గొన్నారు.

## మెస్ చార్జీలను పెంచాలి



మరిపెడ,జనవరి4,ప్రభాతవార్త

ధరల పెరుగుదలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెద్దబోయిన వీరబాబు కోరారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్ అండ్‌బి అతిథిగృహం ఆవరణంలో డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆసరా పెన్షన్స్ పెంచిన విధంగా విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కుమ్మరికుంట్ల రమేష్, ఆర్యన్ సునీల్, సాయి,




ప్రదీప్, మోహన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన

మహబూబాబాద్‌రూరల్,జనవరి4,ప్రభాతవార్త

మహబూబాబాద్ మండలంలోని విఎస్ లక్ష్మిపురంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను స్థానిక నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోట ఏకాంబరం, గ్రామపార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న, బుచ్చయ్య, లింగన్న, పాపయ్య, యాదగిరి, సురేష్, పుణ్యపుర్తి ఐలయ్య, వీరబోయిన రవి, మహేష్, నరేష్, బాలాజీ, జర్పుల రవి, గుండెబోయిన సత్యనారాయణ, నాగరాజు, సురేష్, సుధాకర్, శ్రీను, ఆనంద్, నివాస్, ఐలయ్య, వెంకన్న, జామ్ల, బాలాజీ, కృష్ణ, నాగన్న పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

గార్ల, జనవరి4 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఇంధిరానగర్ కాలనీకి చెందిన వల్లపుదాసు జయప్రసాద్‌ను గురువారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పరామర్శించారు. ఈసందర్బంగా బాధిత కుటుంబాన్ని సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, నాయకలతో ఆయన సందర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబానికి 10వేల రూపాయలను ఆర్ధిక సహాయం అందించారు. మెరుగైన వైద్యం అందించి ఆరోగ్యపట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో భూక్య నాగేశ్వరావు, యాకూబ్‌పాష, గులగట్టు లేనిన్, ఏసుమల్ల రాజశేఖర్, పిల్లలమర్రి వీరస్వామి, సూర్య, తదితరులున్నారు.




## వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో రైతుల నిరసన



వైరా, జనవరి04,ప్రభాతవార్త:

వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతం సంచులు కొరత పేరుతో ధాన్యం కాంటాలు వేయకఉండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తునానరని మార్కెట్‌యార్డ్ నందు రైతులు నిరసన చేపట్టారు. వైరా వ్యవసాయ మారెనకట్‌యార్డ్‌లో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని తేమ శాతం సంచుల కొరత పేరుతో ధాన్యం కాంటాలు వేయకఉండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనా ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌యార్డ్‌లో ధాన్యం బోసి 15 రోజులు గడుస్తున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కొంతమంది రైతులు తెచ్చిన ధాన్యాన్ని కాంటాలు వేసి వెంటనే లారీలకు ఎత్తుతున్నారని తెలిపారు. మార్కెట్‌యార్డ్ మొత్తం ధాన్యంతో నిండిపోయిందని, వర్షం వస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు కలుగజేసుకొని అధికారులతో మాట్లాడి నిరసన విరమించారు. అధికారులు వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందజేత



ఎర్రుపాలెం,జనవరి 4, ప్రభాతవార్త :

ప్రగతి భవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసిన ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించి స్దానిక శాసన సభ్యులు డిప్యూటీ సీఎంకి మండల కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యాక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావులు గురువారం వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంగా ఆర్‌అండ్‌బి రోడ్లు ఎర్రుపాలెం నుండి వయా జమలాపురం, రాజుపాలెం వరకు డబుల్ బెడ్ రూం, రోడ్డు నిర్మాణం, పెద్ద గోపారం నుండి గుంటుపల్లి గోపారం వరకు ఉన్న రోడ్డులో కల్వర్టులు, రోడ్డుకి వైపులా డ్రైనేజ్ నిర్మించాలని కోరుతూ ఇంకా మండలంలో పంచాయితీరాజ్ రోడ్డు అభివృద్ధి చేయాలని కోరుతూ రిప్రజేంటేషన్ ఇచ్చారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం వీరి వెంటనాయకులు ఐలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, వేజెండ్ల సాయికుమార్, లక్కిరెడ్డి అయ్యప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

. గురుకులాల్లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

ఎర్రుపాలెం,జనవరి 4, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం 2023-24 సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశాలక ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎర్రుపాలెం గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఎం పద్మావతి తెలిపారు. అర్హులైన బీసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 100 చెల్లించి ఆన్‌లైన్ లో జనవరి 6వ తేదీ వరకు దదఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం 4తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, పిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని వివరించారు.




# ప్లాస్టిక్ భవిష్యత్ తరాలకు శాపం

**- సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నాటికలు, ఏకపాత్రాభినయం**

**- జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారీ**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 4 - ప్రభాతవార్త:*

ప్లాస్టిక్ వినియోగం అనేది భవిష్యత్ తరాలకు శాపం అని, ఇది పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తోందని, చిన్నతనంలోనే ప్లాస్టిక్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారీ అన్నారు. అదే విధంగా రాష్ట్ర నేషనల్ గ్రీన్ కార్ప్స్ ప్రాజెక్టు ఆఫీసర్ రాధిక, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. స్థానిక సింగరేణి




ఉన్నత పాఠశాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై జిల్లాస్థాయి నాటిక, ఏకపాత్రాభినయం పోటీల్లో విజేతలైన వారికి ఆయన బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజల్లో ప్లాస్టిక్ వినియోగం ద్వారా కలిగే నష్టాలను వివరించడానికి ఇలాంటి నాటికలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆరినడనేటర్ రాజశేఖర్, న్యాయ నిర్ణేతలు కొండల్‌రావు, సత్యనారాయణ, రాజు, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతలు పంపిణీ

*చంద్రుగొండ, జనవరి 4 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో అయోధ్య రామ మందిరం నుంచి తీసుకొచ్చిన అక్షింతలను పూజలు చేసి గ్రామంలో మేళతాళాలతో ఊరేగించి పంపిణీ చేశారు. ఇంటింటికి తిరిగి అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నల్లమోతు రఘుపతిరావు, రామాలయ ఛైర్మన్ నల్లమోతు సత్యనారాయణ, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, ఆలయ ఛైర్మన్ నల్లమోతు రవి, గ్రామస్తులు పత్తిపాక వెంకటేశ్వర్లు, క్రిష్ణమూర్తి, పోట్రు మధుసూధన్‌రావులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌నే 420 అని ప్రజలే ఇంట్లో కూర్చోబెట్టిండ్రు: తోట దేవీప్రసన్న

*కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త:*



అధికారం కోల్పోయామని కడుపు మంటలో మతి భ్రమించి బీఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న స్వయంగా బస్సు ప్రయాణం చేసి ప్రయాణిస్తున్న మహిళలు అభిప్రాయాలను స్వీకరించడం జరిగింది. పది సంవత్సరాలుగా ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వమైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక విలువ బీఆర్ఎస్‌కు లేదని, బీఆర్ఎస్ 420 అని ప్రజలే ఇంట్లో కూర్చోబెట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉపయోగకరమైనటువంటి పథకాన్ని అమలు చేస్తే మహిళలు ఆనంద పడుతుంటే ఓర్వలేక అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు సౌకర్యంపై రాద్ధాంతం చేరస్తున్నారన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఏపీవో

*కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలకు ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవీడ్‌రాజ్ మర్యాద పూర్వకంగా కలిసి గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఈఈ తానాజీ, ఎస్‌వో సురేష్‌కుమార్, ఆర్‌వోఎఫ్ ఆర్‌డీటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## రామాలయ సేవాదళ్ ఆధ్వర్యంలో అక్షింతలు పంపిణీ

*పాల్వంచ, జనవరి 4 - ప్రభాతవార్త:*



పాల్వంచ మార్కెట్‌లో పాల్వంచలోని దశావతారముల గల శ్రీ సీతారామాలయ సేవాదళ్ బృందం వారు మార్కెట్‌లో అయోధ్య శ్రీ రాముని సీతారాముల వారి అక్షింతలు గడపగడపకు పంపిణీ కారర్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా రామాలయం గౌరవ సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ప్రకాష్ ఇంటి నుంచి వీటిని అందించి ప్రారంభించారు. పెండ్యాల రోజాలక్ష్మి, చలువాది రాజ్యలక్ష్మి, వంకధార ఇందిర, అయితా ఝాన్సీ, మానేపల్లి మంజుల, దొంతు మౌనిక, గుబ్బ దుర్గ, కుసుమ హర్షిత పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం, దేహదారుడ్యాలు కలుగుతాయి

**- డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

*పాల్వంచ, జనవరి 4 - ప్రభాతవార్త:*



క్రీడలతో మానసికోల్లాసం, దేహదారుడ్యాలు కలుగుతాయని డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచ నివాసం బొందిలి హరి జ్ఞాపకార్థం ఆయన స్నేహితులు బొందిల హరి మెమోరియల్ క్రికెట్ కప్‌ను ఏర్పాటు చేశారు. ఈ పోటీలను ఆయన ప్రారంభించారు. సీజన్ 3 రాష్ట్రస్థాయి పోటీల్లో భాగంగా గురువారం నుంచే జరిగిన పోటీల్లో ఆయన బ్యాటింగ్ చేసి మాట్లాడారు. క్రీడల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, క్రికెట్ లాంటి అంతర్జాతీయ క్రీడల వల్ల వ్యక్తిగత సామర్థ్యం వెలుగులోకి వస్తుందన్నారు. మాజీ ఎడీపీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంకెల్లి కనకేష్ పటేల్, డైరెక్టర్ యర్రంశెట్టి మధు, పెద్దమ్మగుడి డైరెక్టర్ చింతా నాగరాజు, క్రికెట్ పోటీల నిర్వాహకులు ఫరీద్, తంభల్ల నాగసత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు బ్రెయిలీ

*పాల్వంచ, జనవరి 4 - ప్రభాతవార్త:*



ప్రపంచ అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్, కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. టీవీపీఎస్ ఆధ్వర్యంలో గురువారం పాల్వంచలో అంధుల లిపి నిర్మాత లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం పక్కన వికలాంగుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్వాల పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో గుండపనేని సతీష్, రమణయ్య, అబ్దుల్ నయీం, బిందు, అజహరుద్దీన్, ఆల్తాఫ్, జుర్రిబాబు, సునీత, స్వప్న, ఫాతిమా, శారద, ప్రభాకర్, ప్రియాంక, సాజిద్, కాంగ్రెస్ నాయకులు వజ్జల రాము, గండు భరత్, ఉండేటి శాంతివర్ధన్‌లు పాల్గొన్నారు.

## కూర్సా అధ్యక్షుడిగా పోరెడ్డి రాజేందర్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :*

కేయూ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్(కుర్సా) నూతన కమిటీని కుర్స వ్యవస్థాపక అధ్యక్షులు, మైక్రో బయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.నరసింహారావు ప్రకటించారు. నూతన అధ్యక్షునిగా భౌతికశాస్త్రం రీసెర్చ్ కాలర్ పోరెడ్డి రాజేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా హుస్సేన్ నాయక్, ఉపాధ్యక్షులుగా రెబెనా, శ్రీకాంత్, రూప్‌సింగ్, జాయింట్ సెక్రటరీగా హారిక, రాజ్‌కుమార్, రాజేందర్, అధికార ప్రతినిదిగా జానకి రాములుతోపాటు చంద్రమోహన్, సతీష్‌కుమార్, శరత్‌కుమార్ పాలకమండలి సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ నూతన కమిటీ రెండుసంవత్సరాల పాటు కేయూలోని పరిశోధక విద్యార్థులకు అండదండగా ఉంటూ వారి సమస్యల సాధనకై కృషిచేస్తుందని నరసింహారావు వివరించారు. తన నియామకానికి సహకరించినందుకు డాక్టర్ మోహన్‌రెడ్డి, డాక్టర్ చంద్రరావు, డాక్టర్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ రవీందర్‌లకు రాజేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఎంఎల్ఏ

*భూపాలపల్లి, జనవరి04, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలో గురువారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏను క్రీడాకారులు శాలువా కప్పి సన్మానం చేశారు. పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్ పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభను సందర్శించిన అదనపు కలెక్టర్, ఆర్డీవోలు

చుంచుపల్లి, జనవరి 4 - ప్రభాతవార్త:

మండలంలోని విద్యానగర్‌కాలనీ పంచాయతీలో అభయహస్తం ప్రజాపాలన ధరఖాస్తులు స్వీకరణ గ్రామసేభను జిల్లా అదనపు కలెక్టర్ మధుసూధన్‌రాజు, ఆర్డీవో శిరీషలు గురువారం సందర్శించారు. హెల్ప్ డెస్కులు, ధరఖాస్తులు స్వీకరణ కౌంటర్లను సందర్శించి ప్రతీ ధరఖాస్తులో విధిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పుట్టిన తేదీ, ధరఖాస్తు దారుని సంతకం సేకరించాలని ఆదేశించారు. అనంతరం మెడికల్ కౌంటర్లను వారు సందర్శించి పలు సూచనలు చేశారు. సర్పంచ్ బానోత్ గోవిందు, ఉప సర్పంచ్ శ్రీలక్ష్మీ, ఎంపీటీసీ బానోత్ లక్ష్మీ, తహసీల్దార్ కృష్ణ, కో ఆప్షన్ మెంబర్ మురళి, ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి బొంతు బాబురావు తదితరులు పాల్గొన్నారు.






## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### - డిప్యూటీ సీఎంను కలిసిన టీఆర్‌వీకేఎస్ నాయకులు

పాల్వంచ, జనవరి 4 - ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రివర్యులు మల్లు భట్టివిక్రమార్కను టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర అద్యక్ష, కార్యదర్శులు కేవీ జాన్సన్, కోడూరి ప్రకాష్‌ల ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యుత్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిస్కరించాలని మెమోరాండం గురువారం అందజేశారు. కార్మిక సమస్యలను పరిష్కరించడంలో తగు నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో చారుగుండ్ల రమేష్, నిరంజన్, ఎండీ యూసుఫ్, ఎం. దేవేందర్‌రెడ్డి, పి.రాములు పాల్గొన్నారు.

## గ్రామసభను సందర్శించిన ప్రత్యేక అధికారి సులోచన

చుంచుపల్లి, జనవరి 4 - ప్రభాతవార్త:



మండలంలోని విద్యానగర్ పంచాయతీలో జరుగుతున్న గ్రామసభలు, అభయహస్తం ఆరు గ్యారెంటీల కోసం ధరఖాస్తుల స్వీకరణ గ్రామసభను మండల ప్రత్యేక అధికారిణి సులోచన హాజరై అన్ని కౌంటర్లను పరిశీలించారు. ధరఖాస్తు స్వీకరణ 15 కౌంటర్లు, హెల్ప్ డెస్క్ 10 కౌంటర్లు, మెడికల్ కౌంటర్ అన్ని కౌంటర్లను పరిశీలించి తగు సూచనలు చేసి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వీరి వెంట ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, సర్పంచ్ బానోత్ గోవిందు, ఎంపీటీసీ లక్ష్మీ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి బాబురావు, ఎస్సై ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ గృహ వినియోగదారులు కుల ధృవీకరణ పత్రాలు అందజేయాలి

లక్ష్మీదేవిపల్లి, జనవరి 4 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఎస్సీ,ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులు తమ కుల ధృవీకరణ జిరాక్సు కాపీలను విద్యుత్ బిల్లుతో పాటు అందజేయాలని జిల్లా ఎస్ఈ కే.రమేష్ తెలిపారు. సంబంధిత విద్యుత్ శాఖ ఏఈకి కానీ, సంబంధిత లైన్‌మెన్‌కి కానీ, విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయంలో కానీ, విద్యుత్ బిల్లులు చెల్లించే సెంటర్లలో ఈ కాపీలను అందజేయాలని, జిరాక్సులు ఇచ్చిన వారికి మాత్రమే ప్రభుత్వం వారు ఇచ్చే 0-101 విద్యుత్ యూనిట్లకు గాను విద్యుత్ బిల్లులు సబ్సిడీ పొందగలరని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

చుంచుపల్లి, జనవరి 4 - ప్రభాతవార్త:



మండలంలోని విద్యానగర్‌కాలనీ పంచాయతీలో అభయహస్తం ఆరు గ్యారెంటీలకై ధరఖాస్తుల స్వీకరణ గ్రామ సభలను మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు బదావత్ శాంతి సందర్శించి పరిశీలించారు. ఈ పంచాయతీలో ధరఖాస్తుల స్వీకరణ 15 కౌంటర్లు, హెల్ప్ డెస్కులు 10 కౌంటర్లు, మెగా హెల్త్ డెస్కును ప్రతీ కౌంటర్లను కూడా మండల ప్రజా మండల పరిషత్ అధ్యక్షురాలు నిక్షిప్తంగా పరిశీలించి ధరఖాస్తు దారులతోటి సంప్రదించారు. కౌంటర్ ఇంచార్జులతో మాట్లాడారు. తహసీల్దర్ కృష్ణ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి బొంతు బాబురావు, కో ఆప్షన్ మెంబర్ వాసిరెడ్డి మురళి, చుట్టుపకనకల పంచాయతీల కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు ప్రతీ ఒకనకరూ పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన ఐఎన్టీయూసీ నేతలు

కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త:



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖామంత్రి మల్లు భట్టివిక్రమార్కను ఐఎన్‌టీయూసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. సింగరేణి ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం ఆరు స్థానాల్లో విజయకేతనం ఎగురవేసిన తర్వాత ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్, జనరల్ సెక్రటరీ త్యాగరాజు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్‌లు కలిసి అభినందనలు తెలిపారు. సింగరేణిలో తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందించాలని కోరారు.

## నూతన సీఎండీని కలిసిన ఐఎన్‌టీయూసీ నేతలు

కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ నూతన సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన బలరాం నాయక్‌ను ఐఎన్‌టీయూసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరబాద్‌లోని సింగరేణి భవన్‌లో గురువారం నాయకులు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, జనరల్ సెక్రటరీ త్యాగరాజు, ఏరియా ఉపాధ్యక్షుడు ఆల్బర్ట్‌లు పాల్గొన్నారు.

## మద్యాహ్నా భోజన కార్మికురాలిని పరామర్శించిన కాంగ్రెస్ మహిళా నాయకులు

కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త:



రామవరం 9వ వార్డు నాగయ్యగడ్డ ప్రాంతానికి చెందిన ముచ్చకుర్తి శంకరమ్మ మద్యాహ్నా భోజన కార్మికురాలిగా పనిచేస్తున్నారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వంట పనులు చేస్తున్న సమయంలో అగ్ని ప్రమాదానికి గురై గాయాల పాలయ్యారు. స్థానికులు హుటాహుటిన ఆమెను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న గురువారం ఆస్పత్రిలో ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా పార్టీ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆమె వెంట శ్రీలక్ష్మీ, గుర్రం సుశీల, దివ్య, తెలంగాణ ఉద్యమకారుడు బత్తిని రాజశేఖర్, గాధం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త:



స్థానిక రుద్రంపూర్‌లోని శ్రీ సీతారాచంద్రస్వామి దేవాలయంలో అవుటుపల్లి రాంబాబు గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని 16 మంది స్వాములు నిర్వహించారు. ఈ వేడుకలో కాంగ్రెస్ నాయకుడు, ఏఐటీయూసీ నేత ఎండీ రజాక్ పాలొనగని పూజలు చేశారు. సక్కుల సత్తి, సుంకరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 16 మంది స్వాములు శబరిమలైకు బయల్దేరి వెళ్లారు. వారికి మంచిగా దర్శనం చేసుకొని తిరిగి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మీ, నూకరాజు, ఆర్‌కే సురేష్, రంగినరేని వెంకటేశ్వర్లు, 14 నంబర్ సత్తి, పూదరి గట్టు, సిరంగి వెంకటేశ్వర్లు, సారయ్య, బ్యాంక్ రాధాకృష్ణ, కాపు రాజయ్య, బడే మురళి, శివ, కూరగాయల శ్రీనివాస్, చింటూ, కార్తీక్, ప్రసాద్, అమన్ తదితరులు పాల్గొన్నారు.

## టీవీపీఎస్ ఆధ్వర్యంలో లూయి బ్రెయిలీ జయంతి వేడుకలు

కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త:



ఆంధుల లిపి నిర్మాత లూయిస్ బ్రెయిలీ జీవితం నేటి యువతకు ఆదర్శం అని టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుండపనేని సతీష్ అన్నారు. టీవీపీఎస్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. అంధుల కోసం ఆయన చేసిన పోరాటాలను వివరించారు. ప్రతీ ఒక్కరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటి నాగేశ్వరరావు, సున్నం కరుణాకర్, చాంద్‌పాషా, ఖాసీం, శైలజ, కళాబాబు రెడ్డి, గట్ల రమేష్, రాజేందర్‌లు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

- ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు
- ప్రజలు నచ్చే విధంగా ప్రభుత్వ ప్రజాపాలన
- మణుగూరు మండలం పగిడేరు ప్రజా పాలనలో పినపాక ఎమ్మెల్యే పాయం



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి4 : ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన అని, ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అన్ని రకాలుగా న్యాయ జరుగుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలోని పగిడేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం 6 గ్యారంటీ పథకాల అమలులో భాగంగా ప్రజాపాలన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన అన్ని వర్గాల పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. ప్రతి పథకాన్ని నిరుపేదలకు అందించే విధంగా ప్రజాపాలనను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 6 వరకు ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభల్లో 6 గ్యారంటీలు అమలుకు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు నచ్చే విధంగా ప్రజాపాలన కార్యక్రమం ధరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. నిరుపేదల ఇంటి వద్దకే ప్రభుత్వ ఫలాలు అని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా అధికారులు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ విషయంలో ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు, అధికారులు డబ్బులు వసూళ్ళ చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. తొలుత గ్రామ పంచాయతీలోని ప్రజలు ఎమ్మెల్యే పాయంకు ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వేరువేరుగా నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు






కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త: 'వార్త' దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రజాప్రతినిధులు వేరు వేరుగా గురువారం నాడు ఆవిష్కరించారు. వార్తా పత్రికల్లో వచ్చే కథనాలు చాలా బాగున్నాయని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్న యాజమాన్యానికి, విలేఖరులకు, ఉద్యోగులకు వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, చుంచుపల్లి రిపోర్టర్ జాన్సన్ (బాబు), జూలూరుపాడు రిపోర్టర్ పెండ్యాల భాస్కర్ పాల్వంచ క్రైం రిపోర్టర్ సయ్యద్ వలీబాబా తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ తన నివాసంలో వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్తా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, జూలూరుపాడు రిపోర్టర్ పెండ్యాల భాస్కర్ పాల్గొన్నారు. కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ చేతుల మీదుగా వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుమార్, వార్తా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, జూలూరుపాడు రిపోర్టర్ పెండ్యాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## గ్రామసభలను పరిశీలించిన జేసీ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలో జరుగుతున్న ప్రజా పాలన గ్రామసభలను జాయింట్ కలెక్టర్ రాంబాబు గురువారం సందర్శించి పరిశీలించారు. మండల పరిధిలోని ఆర్లగూడెం, నర్సాపురం, నడికుడి, చిన్న నల్లిబెల్లి, కొత్తపల్లి, మహదేవపురం, గ్రామపంచాయతీల పరిధిలో 6వ రోజు గ్రామసభలు జరిగాయి. నడికుడి, చిన్న నల్లబెల్లి గ్రామపంచాయతీల్లో జరుగుతున్న గ్రామసభలను భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పరిశీలించగా, నర్సాపురం గ్రామపంచాయతీలో జరుగుతున్న గ్రామసభను జాయింట్ కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో మంగీలాల్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు అందించారు. ప్రతి ఒక్క లబ్ధిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా ఆరవ రోజు గ్రామసభల్లో 1,870 ధరఖాస్తులను అధికారులు లబ్ధిదారుల నుండి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఏవో నవీన్‌కుమార్, ఎఈ రాజ్‌సుహాస్, రామ్ పాల్గొన్నారు.


## భక్తి శ్రద్ధలతో అయోధ్య అక్షింతల శోభాయాత్ర



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : అయోధ్యలోని రామమందిర ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలోని శ్రీదాసాంజనేయ స్వామి వారి దేవాలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో గురువారం శోభయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు డా.పిన్నింటి రాజశేఖర్, కమల దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ శిరపు వీరరాఘవరెడ్డి, ఆలయ అర్చకుడు రాజగోపాలాచారి ఆధ్వర్యంలో గ్రామంలోని శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అష్టోత్తర శతనామార్చన, పుష్పార్చన, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయోధ్య శ్రీరామ అక్షింతలను స్వీకరించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు గుడ్ల తాతారావు, అంజిరెడ్డి, పిలకా నాగేందర్‌రెడ్డి, పిలకా నాగేశ్వరరావు, పలువురు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభల్లో దుమ్ముగూడెం మండలం నర్సాపురం, నడికుడి, చిన్ననల్లబెల్లి గ్రామాల్లో భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు అందించిన ధరఖాస్తులను స్వీకరించారు. లబ్ధిదారులు ఇచ్చే ధరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలన చేసి వాటి ముందే సరిచేసి ధరఖాస్తు స్వీకరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పలువురు అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే విజయాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాలి

**-మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
రాబోయే విజయాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న ఖమ్మం పార్లమెంట్ సమాయత్త సమావేశంలో ప్రతి నియోజకవర్గం నుండి 100 మంది ముఖ్యులతో హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో తప్పక హాజరు కావాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల కోసం భారత రాష్ట్ర సమితి పూర్తి స్థాయిలో సమయత్తమవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ భవన్ వేదికగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ముఖ్య నేతలతో సమాయత్త సమావేశం నిర్వహించనున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎలాంటి పార్టీలైనా గెలుపు, ఓటములు చవిచూస్తూనే ఉంటాయని, ఇది ప్రజా స్వామ్యంలో సాధారణమైన విషయమని, ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎన్నికలు ఒక భాగం మాత్రమే అని, ప్రజల తీర్పును గౌరవించవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రజలు ఎప్పుడు ఎలాంటి తీర్పు ఇస్తారో ఆ విధంగానే స్వీకరిస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అధిష్టానం మేరకు పని చేయలని, అందులో భాగంగా ఈనెల 9వ తేదీన జరగనున్న సమావేశంలో తప్పక పాల్గొనాలని అన్నారు. వేదిక మీద ఉన్న వారిలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, ఆర్‌జేసీ కృష్ణ, భీరెడ్డి నాగచంద్ర రెడ్డి, మద్దినేని వెంకట రమణ, తాళ్లూరి జీవన్ కుమార్, వైస్ ఎంపీపీ గుత్తా రవి, నున్నా



మాధవ రావు, తాజ్‌ఉద్దీన్, శీలంశెట్టి వీరభద్రం, ఇస్సాక్, షౌకత్ అలీ, మండల అధ్యక్షుడు వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# బీఆర్ఎస్ నాయకుడి మృతి పట్ల పువ్వాడ సంతాపం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం బీఆర్ఎస్ నాయకుడు పైడిపల్లి సత్యనారాయణ మాతృమూర్తి అరుణ మరణం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలిపారు. బోనకల్ మండలం కలకోట గ్రామంలో జరిగిన సంతాప కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి పువ్వాడ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ నాగండ్ల కోటి, భీరెడ్డి నాగచంద్రారెడ్డి, యువజన నాయకుడు దేవభక్తుని కిషోర్ బాబు, గొల్లపూడి హరికృష్ణ, చావా హనుమంత్ రావు, సిరిపురపు సుదర్శన్, మోరంపుడి సాయి, రాము తదితరులు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా విలాసోత్సవం

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగమైన విలాసోత్సవం వైభవోపేతంగా జరిగింది. గురువారం శ్రీస్వామి వారు వనవిహార మండపం (గోకులరామమ్)లో వేంచేసి భక్తుల సేవలను స్వీకరించారు. ముందుగా శ్రీస్వామి వారిని శ్రీవెంకటేశ్వర స్వామి రూపంలో అలంకరించి కల్పవృక్ష వాహన పల్లకీలో ఆశీనులను చేశారు. కాగా ఈ సేవ గురువారం పట్టణ ప్రముఖ పారిశ్రామిక వేత్త హరిశ్చంద్రనాయక్ ఆధ్వర్యంలో జరగగా వారి కుటుంబసభ్యులతో స్వయంగా శ్రీస్వామి వారి పల్లకీను మోస్తూ దేవస్థానం నుండి గోకులరామమ్ మండపానికి తీసుకుని వచ్చారు. శ్రీస్వామి వారిని గోకులరామమ్ మండపంలో ఆశీనులను చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనేకమంది భక్తజనం శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులందరికి ప్రసాద నివేదన చేశారు. శ్రీస్వామి వారి మండపంలో చిన్నారుల కోలాటాలు, నృత్యప్రదర్శన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**-ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందడమే కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన లక్ష్యం**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
గురువారం బూర్గంపహాడ్ మండలం అంజనపురం గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ గ్రామ సభను ప్రారంభించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఆరు గ్యారెంటీల హామీలు అర్హులైన పేదలకు ప్రతి ఒక్కరికి ఆరు పథకాలు వచ్చే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని, ఈ యొక్క ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాలు ఈనెల 6వ తారీఖు వరకు ఉంటాయని, అధికారుల నేరుగా ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తు స్వీకరిస్తారని చెప్పారు. ఈ ప్రజా పాలన గ్రామసభలో మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ అర్హత గల ప్రతి ఒక్కరు వృద్ధాప్య ఫింఛన్లు, గ్యాస్, రేషన్ కార్డులు, పోడు భూమి పట్టాలు గురించి ప్రతి ఒక్క సమస్యను ఈ ప్రజా పాలనలో పెట్టండి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతి పేద



బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో వారిని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ మరొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గత ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఎం లేదని ఆయన అన్నారు. మీకు ఏ కష్టం వచ్చిన మణుగూరులో ప్రజాభవన్ మీకు అందుబాటులో ఉంటుందని, మీకు ఏ పని కావాలన్నా ఎవ్వరికి కూడా రూపాయి ఇవ్వొద్దని, అలా ఎవరైనా డబ్బులు అడిగితే నా దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. నా గెలుపు కోసం కృషి చేసిన వాళ్ళని కార్యకర్తలను నేను నా గుండెల్లో పెట్టుకొని ప్రతి ఒక్కరిని కాపాడుకుంటా, ఎవరు అధైర్య పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించిన మేయర్ నీరజ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



గురువారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభిలు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ జూబ్లీ క్లబ్ నందు ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రలను సందర్శించి పరిశీలించారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే ప్రజలకు దరఖాస్తు ఫారాలములో ఏ విధంగా పూర్తి చేయాలో గృహ జ్యోతి పథకం గురించి అవగాహన చేస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, డీఈఓ, డిసిపి కేఎంసీ, ఏఈలు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఐక్యంగా హక్కుల కోసం పోరాడాలి

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 4 :*




అందరూ ఐక్యంగా హక్కుల కోసం పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్యాచారి అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన బార్‌షాప్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సత్ప్రవర్తన కలిగి కష్టమర్లతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ప్రత్యేకంగా సంక్షమం కోసం నిధి ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బార్ షాప్ వర్కర్లకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింపం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆర్. లక్ష్మీనారాయణ, పగిడియా, పంపత్, లక్ష్మణ్, నర్సింహారావు, కొండయ్య, ఉప్పలయ్య, సాంబ , వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన డీఎంఅండ్‌హెచ్‌వో శిరీష

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 4 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును గురువారం తన నివాసంలో డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శిరీష కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఏ క్యాలండర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి4 :*

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం తన నివాసంలో ఆదివాసి టీచర్స్ అసోషియేషన్ (ఏటీఏ) 2024 క్యాలండర్‌ను ఆవిషర్నించారు. ఈ కార్యక్రమంలో ఏటీఏ రాష్ట్ర, జిల్లా నాయకులు చీమల సత్యం, కోరెం శ్రీను, పాయం రంగారావు, సింగా రవిబాబు, పూనెం బాలరాజు, పద్దం సూర్యనారాయణ, వజ్జ శ్రీకాంత్, సూర్ణపాక యశోద, రమాదేవి, శ్రీదేవి, సురేష్, నారాయణస్వామి, సారయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# అన్నింటా అభివృద్ధి చేస్తా

**-పినపాక ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 4 :*



అన్నింటా గ్రామ పంచాయతీని అభివృద్ధి చేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అన్ని రకాలుగా పంచాయతీని అభివృద్ధి చేయడంతో పాటు బీటీపీఎస్ రైల్వేలైన్ వల్ల భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులకు న్యాయం చేస్తానని అన్నారు. తొలుత గ్రామంలో ఎమ్మెల్యే పాయంను ఘనంగా సన్మానించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, మండల సీపీఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు యడారి రమేష్, కేవీరావు, బాడిస సతీష్, పుచ్చకాయల శంకర్, శ్రీకాంత్, ఆవుల నర్సింహారావు, శేషగిరి, శ్రీను, తదతరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**ఆపద్బాంధువుడు వైస్ ఎంపిపి**

*పినపాక, జనవరి 04, ప్రభాతవార్త*



అందరికీ సుపరిచితులు, ఆపదలో ఉన్న వాళ్లకి ఆపద్బాంధువుడు మండల వైఎస్ ఎంపిపి కందిసుబ్బారెడ్డి మండల వ్యాప్తంగా ఎంతోమంది బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ మానవత్వం చాటుకుంటున్నారు. మండల పరిధిలోని అమరారం గ్రామ పంచాయతీ జిన్నలగూడెం గ్రామానికి చెందిన పాయం బక్కయ్య కుమార్తె ప్రవళిక అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి దశదిన కర్మలకు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా కరోనా కష్ట కాలంలో కరోనా బారిన పడి పూట గడవని పేద కుటుంబాలకు ప్రతి పేద కుటుంబానికి 50 కేజల బియ్యం, నిత్యావసర వస్తువులు అందించి మానవత్వం చాటుకున్నారు. మండల వ్యాప్తంగా పలు సందర్భాల్లో తన దృష్టికి వచ్చిన బాధిత కుటుంబాలకు తనవంతుగా సహాయ సహకారాలు అందించారు. నిజమైన పేదవానికి సహాయం అందించడంలో సాటి మనిషిగా తనకు తృప్తి ఉంటుందని ఆయన అన్నారు.

## ఆర్థిక సాయం అందించిన ఎంపిటిసి

*పినపాక, జనవరి 04, ప్రభాతవార్త*



మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామానికి చెందిన బూరిక ముత్తయ్య నిద్రిస్తున్న సమయంలో ఇంటిగోడ కూడి కాలు విరిగి ఆస్పత్రి పాలయ్యాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ముత్తయ్య వైద్య ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎంపిటిసి చింతపంటి సత్యం బాధితున్ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక పాస్టర్ మైసా యేసేబు, బడే సాగర్, సరోజిని, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నేతల పరామర్శా

*పెద్దవంగర, జనవరి4, ప్రభాతవార్త*

మండలకేంద్రంలో మచ్చసోమయ్య, అవుతాపురం గ్రామంలో బెల్లంకొండ లచ్చమ్మలు గురువారం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ బౌతికకాయాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగు మురళిగౌడ్, మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎండి జాను, కొమరమల్లు, లక్ష్మణ్, బొమ్మెరబోయిన రవి, రాములు, గోపాల్, వీరేష్, యాకుబ్, సత్తయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర కీలకం

**క్యాలెండర్ ఆవిష్కరణలో సిఐ శివ ప్రసాద్**

*పినపాక, జనవరి 04, ప్రభాతవార్త*



పత్రికలు ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలికి తీస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఏడూళ్ల బయ్యారం సిఐ కె.శివప్రసాద్ అన్నారు. ఇ.బయ్యారం పోలీసు స్టేషన్‌లో స్థానిక ఎస్ఐ నాగుల్ మీరాఖాన్‌తో కలిసి గురువారం వార్త జాతీయ పత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ మీడియా రంగంలో ప్రతి నిత్యం నూతన వార్తలను ఎప్పటికపుడు పాఠకులకు అందిస్తూ నిజాలను నిర్భయంగా వెలికి తీసి ప్రజలకు వార్త దిన పత్రిక చేరవైందన్నారు. ప్రజల్లో మంచి ఆదరణ పొందుతున్న వార్త దినపత్రికకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వార్త పత్రిక ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తోట గంగాధర్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ బృహస్పతి, ఉపాధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, ప్రెస్‌క్లబ్ సభ్యులు బొగ్గం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 36మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :*

కాకతీ య యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 36మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఆదిలాబాద్ జిల్లాలో 16మంది, వరంగల్ జిల్లాలో 14మంది, ఖమ్మం జిల్లాలో ఆరుగురు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమల దేవి తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన అప్పం కిషన్

*భూపాలపల్లి, జనవరి04, ప్రభాతవార్త*



వైఎస్సార్ తెలంగాణ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ షర్మిలతో కలసి ఏఐసిసి కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే వైఎస్ షర్మిలకు కండువా కప్పి ఆహ్వానించగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్‌ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అప్పం కిషన్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ప్రధాని చేయటం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గారి లక్ష్యమని అని ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడు ఎన్ఎస్‌యుఐలో పనిచేయటం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో ఏ భాద్యత ఇచ్చినా శక్తివంచన లేకుండా నిజాయితిగా నిబద్ధతతో పనిచేస్తామని వెల్లడించారు. అనంతరం డిల్లీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రముఖులను కలసి వారి ఆశీర్వాదం తీసుకోవటం జరిగిందని అప్పం కిషన్ తెలిపారు.

# ఇంటింటికి ప్రజాపాలన దరకాస్తులు అందజేత



**ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త4:** ప్రజాపాలనకు సంబంధించిన అభయాస్తం ధరకాస్తులను 23వ వార్డులో వార్డు ప్రత్యేక అధికారి ఆర్పీ నాగలక్ష్మి సహకారంతో స్ధానిక వార్డు కౌన్సిలర్‌పర్యవేక్షణలో గురువారం ఇంటింటికి వెళ్ళి అందజేసారు.ఈ మేరకు వార్డు ప్రత్యేక అధికారి,కౌన్సిలర్‌లు మాట్లాడుతూ, నేడు,రేపు 23వ వార్డులో నిర్వహించే ఈ ప్రజా పాలన కార్యాక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నరు.ఈ పథకం అమలు సంబంధించి ఎవరు ఏలాంటి అపోహలకు గురిచేసిన కంగారుపడవద్దన్నారు. పథకాలు అమలు, వర్తింప చేసే విషయంలో మధ్యవర్తులనుగాని,దళారులనుగాని నమ్మవద్దని పూర్తిగా క్షేత్రస్ధాయిలో పరిశీలన సర్వే చేసి అర్హులను గుర్తిస్తారన్నారు.ఇదిఇలా ఉండగ పట్టణంలోని 11వ వార్డులో జరిగిన ప్రజాపాలన కార్యాక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గోచికొండ శ్రీదేవి పరిశీలించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టా త్మకంగ అందజేసే ఈ ఆరుగ్యారేంటిల పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త4:** ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రజలకు తెలిపారు.

గురువవారం పట్టణంలోని 13వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యాక్రమంలో అయన పాల్గొని మాట్లాడుతూ,ఆరు గ్యారంటీల పథకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగ చేపట్టిని ప్రజాపాలన కార్యక్రమం ద్వార పేద ప్రజలకు ఆందించే ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేసే దిశగ ప్రభుత్వం చోరవ చూపటం అభినందనీయమన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సోనియాగాంధీ రూపొందించిన ఆరు గ్యారేంటల సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమంచేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో బృందాలుగా ఏర్పడిన అధికారులు సిబ్బంది, ప్రజలకు ఉచితంగ దరఖాస్తులుఅందజేసి వారి వద్ద నుంచి తిరిగి తీసుకోవటం జరుగుతుందన్నారు. పథకాల అమలు విషయంలో దళారులను నమ్మ వద్దని,ఇలాంటి వారు ఉంటే వారిపైకఠిన చర్యలు తప్పవన్నారు.ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో ఒకటైన మహిలలకు ఉచిత బస్ ప్రయాణం,ఆరోగ్య శ్రీ పథకం పరిధిని రూ.10లక్షలకు పెంచటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు కలిపించాలన్నారు.ఎట్టి పరిస్థితిలో మధ్య దళారులను నమ్మవద్దన్నారు.అదికారులు,ప్రజా ప్రతినిధులు సమిష్టిగా పనిచేయాలలిని ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయవద్దన్నారు.వార్డు ప్రత్యేక అధికారులు,సిబ్బందిమున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రజలు సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

**-అనవసర లింకులు ఓపెన్ చేయవద్దు**
**-గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్‌లకు స్పందించవద్దు**
**-అత్యాశలకు పోయి మోసపోవద్దు**
**-ఎస్సై ఎస్.కె తాహెర్‌బాబా**

**మరిపెడ,జనవరి4,ప్రభాతవార్త**

సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అప్పుడే వారి నుండి మనం రక్షించబడుతామని మరిపెడ ఎస్సై ఎస్.కె తాహెర్‌బాబా అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలు, సైబర్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మోబైల్‌ఫోన్‌లకు, ఈమెయిల్స్‌కు వచ్చే మెసేజ్‌ల పట్ల స్పందించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మోబైల్‌ఫోన్‌లకు క్రేడిట్‌కార్డుల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరు నమ్మి మోసపోవద్దన్నారు. అనవసర విషయలాను తెలుసుకునే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇన్స్‌ట్రాగ్రామ్ ఖాతాలో ఫాలో అవుతూ వాటి స్క్రీన్‌షాట్‌లను పంపి నగదు అందజేస్తామని వచ్చే పోస్టులు, సందేశాలను నమ్మకూడదని అన్నారు. అవాంచనీయ సంఘటనలు ఎదురైతే యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ చైల్డ్‌లైన్‌ల పిర్యాదుకు 1098, సైబం క్రైం పిర్యాదుకు టో ల్‌ఫ్రి నెంబర్ 1930, పోలీస్ నవాయం కొరకు డయల్ 100కు సమాచారం అందజేయాలని తెలిపారు. ఆయన వెంట రెండవ ఎస్సై మౌలాన, సిబ్బంది ఉన్నారు.



## కోర్టు ఆదేశాల మేరకు మానుకోట అక్రిడిటేషన్ కమిటీలోకి నాగేశ్వర్‌రావు

**మహబూబాబాద్,జనవరి6,ప్రభాతవార్త**

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మహబూబాబాద్ అక్రిడిటేషన్ కమిటీలోకి సినియర్ జర్నలిస్టు, టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ నాయకులు మట్టూరి నాగేశ్వర్‌రావును జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కలెక్టర్ తిరిగి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఐ అండ్ పిఆర్ తెలంగాణ కమిషనర్ అశోక్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. యూనియన్ నుండి అక్రిడిటేషన్ కమిటీ మెంబర్‌కు తీసుకోవడంలో సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిజమైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా కృషిచేస్తానని అన్నారు.

## సైదులుగౌడ్‌ను పరామర్శించిన రంగన్నగౌడ్



**కురవి,జనవరి4,ప్రభాతవార్త**

మండలంలోని చింతపల్లి గ్రామపంచాయతీకి చెందిన కొంపెల్లి సైదులుగౌడ్ ఇటీవల వృత్తిరిత్యా తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో జారి కిందపడగా తీవ్ర గాయాల పాలైయ్యాడు. హైద్రాబాద్‌లోని యశోదా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న సైదులుగౌడ్‌ను గురువారం గౌడసహకార సంఘం జిల్లా అధ్యక్షుడు రంగన్నగౌడ్ పరామర్శించారు.




## కోర్టు డైరీని ఆవిష్కరించిన రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్



**ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త4:** ఇల్లందు బార్ ఆసోసియోషన్ హల్లో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ దూస జనార్ధన్ కోర్టుకు సంబంధించిన డైరీ,నూతన క్యాలేండర్‌ను గురువారంఆవిష్కరించారు.అనంతరం ఇందుకు సంబందించిన క్యాలేండర్స్ ,డైరీలు,టెబుల్ క్యాలేండర్స్‌ను న్యాయవాదులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందుబార్ కౌన్సిల్ అధ్యక్షుడు మామిడి సత్య ప్రకాష్,ఎగ్జిక్యూటీవ్ బాడీ జనరల్ సెక్రెటరీ,సత్యనారయణ,కీర్తి కార్తీక్,కోశాధికారి ఉమామహేశ్వరరావు,న్యాయవాదులు పాల్గొన్నారు.

## సంతోష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటది



**ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త4:** ఆనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంతోష్‌కు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటదని కాంగ్రెస్ మహిళా రాష్ట్రప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి,మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు అయనకు బరోసాను ఇచ్చారు.గురువారం పట్టణంలోని 14వలోని అయన నివాసంకు వెళ్ళి అయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం అయన కుటుంబానికి బియ్యంతోపాటు కొంత ఆర్థికసహకారం అందజేశారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు జానీ,పోశం వెంకటేశ్వర్లు,సిరిమల్ల రాజు,శివాని,సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి




**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి4,ప్రభాతవార్త**

రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపియం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. గురువారం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకేంద్రంలోని కురవిగేటు సమీపంలో 255/1 సర్వే నెంబర్‌లో సిపియం పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లులేని నిరుపేదలు ఇండ్లు వేసుకొని నివసిస్తున్నారని అట్టి వారిపై భూకబ్జాదారులు ఇప్పటికే 19సార్లు దాడులు చేయించారని ఇది అత్యంత హేయమైన చర్య అన్నారు. ఈ నెల 11న సిపియం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరుతూ నర్సంపేట బైపాస్‌రోడ్ నుండి ప్రదర్శనగా తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## సదరం క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి

దమ్మపేట, జనవరి 4 ప్రభాతవార్త:

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల కొరకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న సదరం క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఏ ద్వారా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందుకు గాను ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ మీసేవా కేంద్రాల్లో దివ్యాంగులు చేసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో శారీరక లోపం గల వారికి జనవరి 6, జనవరి 17 తేదీల్లో, బుద్ధి మాద్యం మానసిక అనారోగ్యం గల వారికి జనవరి 24, జనవరి 27 తేదీల్లో, దృష్టిలోపం వారికి జనవరి 10న వినికిడి లోపం గల వారికి జనవరి 31న సదరం క్యాంప్‌లు జరుగుతాయని కావున ముందుగా స్లాట్‌లు బుక్ చేసుకొని వైకల్య నిర్ధారణ పరీక్ష(సదరం క్యాంప్)లకు హాజరు కావాలని తెలిపారు.

## మేనేజర్‌గా పదోన్నతి పొందిన బెల్ రవి



కారేపల్లి, జనవరి 4,, ప్రభాతవార్త :

కారేపల్లి మండలం భల్లూ నగర్‌తండాకు చెందిన గుగులోత్ రవి మేనేజర్ (పాస్ట్ ట్రాక్) గా పదోన్నతి పొందారు. హైదరాబాదులోని భారత్ ఎలక్ట్రానిక్స్‌లో రవి డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ఆయన సేవలకు మెచ్చి సంస్థ జనరల్ మేనేజర్ కె శ్రీనివాస్ బుధవారం హైదరాబాదులో రవికి పదోన్నతి పత్రంతో పాటు ప్రశంసలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిఖిల్‌కుమార్ జైన్, విశ్వనాథంలు పాల్గొన్నారు. కాగా పదోన్నతి పొందిన గుగులోత్ రవికి మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా పాలన సభలో ప్రజావాణి

### సమస్యలు పరిష్కరించాలని పలువురు వినతి



కారేపల్లి,జనవరి 4, ప్రభాతవార్త :

ఎన్నో సంవత్సరాల క్రితం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న వాటికి సంబంధించిన బిల్లులు రాలేదని ఓ మహిళ పోడు పట్టాలివ్వాలని మరొకరు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు తమ సమస్యలను ప్రజా పాలన సభలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు విన్నవించుకున్నారు. ప్రజా పాలన సభకు సమావారం బుధవారం విచ్చేసిన ఎమ్మెల్యేకు పోడు సాగు చేసుకుంటున్న పట్టాలివ్వాలని పలువురు మాకు ఇల్లు లేవు మంజూరు చేయాలని ఓ దివ్యాంగుడు నాకు పింఛన్ రావట్లేదని తెలపగా ఎమ్మెల్యే స్పందించి త్వరణమే ఆ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తాను సాధ్యమైనంత వరకు మీ సమస్యలను పరిష్కరించే దిశలోనే పనిచేస్తానని ఏలాంటి ఆందోళనలు చెందవద్దని బాధితులకు హామీ ఇచ్చారు.

## ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

కారేపల్లి,జనవరి 4, ప్రభాతవార్త :

తెలంగాణ ఉద్యమంలో పలు రకాల ఇబ్బందులను కేసులను ఎదుర్కొన్న ఉద్యమకారులకు ప్రభుత్వం రూ. 25వేలు పెన్షన్స్ ఆప్ కరీం కల్పించాలన్ని టిఎస్‌ఎప్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర నరేష్ కుమార్ అన్నారు. ఖమ్మంలో జరిగిన ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ.... సింగరేణి మండలంలో 10మందికి పైగా ఉద్యమకారులు ఉన్నారని ఈనాడు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఉద్యమకారుల జీవన ప్రతి కోసం ఉపాధిని మెరుగుపరుచుటకు రూ. 20లక్షలు వడ్డీ లేని రుణాలను అందించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఉద్యమకారులకు వర్తింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పి రాష్ట్ర కార్యదర్శి అజ్మీర శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు స్వీకరించిన ఎంపిపి



అశ్వారావుపేట రూరల్, జనవరి 4 ప్రభాతవార్త:

మండలం పరిధిలోని పలుగ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజలు అందజేసిన దరఖాస్తులను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి స్వీకరించడం జరిగింది. గురువారం మండల పరిధిలోని పేరాయిగూడెం, గుమ్మడవల్లి, కోయరంగాపురం, అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలను ఆయన సందర్శించారు. ఈ నేపథ్యంలో పలు పథకాలపై ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, సర్పంచ్‌లు నార్లపాటి సుమతి, అట్టం రమ్య, కంగాల గోవింద్, ఎంపిటిసి సత్యవరపు తిరుమల, కార్యదర్శులు హరికృష్ణ, శ్రీరామమూర్తి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానం లోపాలపుట్ట



అశ్వారావుపేట రూరల్, జనవరి 4 ప్రభాతవార్త:

నూతన విద్యా విధానం పేరుతో అనాగరిక చర్యలు తెరపైకి తెస్తున్న కేంద్ర విద్యా విధానం లోపాల పుట్ట అని దీనిని విద్యార్థి లోకం తిప్పి



కొట్టాలని ఎఐఎస్‌ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ కళాశాలలో అజిత్ అధ్యక్షతన జరిగిన సదస్సులో హరీష్ మాట్లాడారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న విద్యా విధానాలు విద్యార్థులకు భవిష్యత్‌ను నిర్దేశించే విధంగా ఉండాలి తప్ప వాళ్ల కాళ్ళకు సంకెళ్ళుగా మారకూడదని అన్నారు. ఈ చర్యలకు కేంద్రం స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ఈ విధానం కంటే పాత విధానమే ఎంతో మేలైనదిగా ఉందని స్పష్టం చేశారు. జాతీయ నూతన విద్యావిధానాన్ని విరమించుకోని పక్షంలో ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోట రాజు, కల్యాణ్, వంశీ, కృష్ణ, లక్ష్మి, ప్రియాంక, రమ్య,శేఖర్, రవి, శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి



దమ్మపేట, జనవరి 4 ప్రభాతవార్త:

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు జరుగు చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలని ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు కోరారు. గురువారం మండల విద్యాశాఖ అధికారిని కీసరి లక్ష్మితో కలిసి సైన్స్ సంబరాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. 8.9.10 తరగతుల విద్యార్థులకు గత 35 సంవత్సరాలుగా న విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19న మండల స్థాయి, ఈనెల 27, ఫిబ్రవరి 3న ఉంటుందని జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సి సిబ్బంది ఉమామహేశ్వరరావు, రమేష్, అశోక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.




## తుమ్మల చిత్రాన్ని బహుకరించిన అభిమాని



దమ్మపేట, జనవరి 4 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుపై ఓ చిత్రకారుడు తన వీరాభిమానాన్ని చాటుకున్నారు. చిత్రకారుడు రవి తుమ్మల నాగేశ్వరరావు ముఖచిత్రాన్ని గీసి గురువారం మండల పరిధిలోని గండుగులపల్లిలోని ఆయన స్వగృహంలో తుమ్మలకు అందజేశారు. తన చిత్రాన్ని చేతితో వేసి ఇవ్వడం పట్ల తుమ్మల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అచ్యుతరావు, ఎంపిడిఓ, ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు డబ్బులు ఇవ్వనవసరం లేదు

### -ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



దమ్మపేట, జనవరి 4 ప్రభాతవార్త:

ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన గ్రామ సభలకు సంబంధించి దరఖాస్తులకు ఎటువంటి డబ్బులు చెల్లించనవసరం లేదని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సూచించారు. గురువారం మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో ఎమ్మెల్యే జారె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం కల్పించిన ఆరుగ్యారెంటీల పథకాలకు సంబంధించి దరఖాస్తులు ప్రభుత్వం ద్వారానే ఉచితంగా అందజేయడంతో పాటు హెల్ప్‌డెస్క్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కావున దరఖాస్తులు ఎక్కడా కొనక్కర్లేదని ప్రజలు ఈ విషయాన్ని గమనించి దరఖాస్తును ఉచితంగా పొంది మీకు అర్హత కలిగి నటువంటి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, తహశీల్దార్ మోజాహుద్దీన్, ఎంపిడిఓ నాగేశ్వరరావు, సర్పంచ్ అనూష, కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 2370 దరఖాస్తులు స్వీకరణ:

గురువారం మండలంలో మూడు పంచాయతీల్లో జరిగిన గ్రామ సభల ద్వారా 2370 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ముష్టిబండలో 850 కుటుంబాలకు 982 దరఖాస్తులు, నాగుపల్లిలో 1031 కుటుంబాలకు 895 దరఖాస్తులు, అంకంపాలెంలో 506 కుటుంబాలకు 493 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కాగా ఇప్పటి వరకూ 15721 కుటుంబాలకు గాను 15360 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని అన్నారు.



# ప్రజాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం: మంత్రి తుమ్మల

## - కొణిజర్ల మండలం అంజనాపురం గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ పనులు పరిశీలన
## -భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేస్తాం-9 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశం

**కొణిజర్ల, జనవరి04,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కొణిజర్ల మండల పరిధిలోని అంజనాపురం గ్రామ సమీపంలో గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌తో కలిసి ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏ ఒక్కరికి నష్టం జరగకుండా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని ఉద్ఘాటించి పామాయిల్ ఫ్యాక్టరీ పనుల పురోగతిపై ఫ్యాక్టరీ నిర్వాహకులు,



అధికారుల నుండి వివరాలు అడిగి ఫ్యాక్టరీకి భూములు ఇచ్చిన రైతులకు ఏ విధమైన నష్టం జరగకుండా తగిన పరిహారం అందేలా చూస్తానని పామాయిల్ ఫ్యాక్టరీ పనులు 9 నెలల్లో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మండల పరిధిలో గల లాలాపురం సమీపంలో ఉన్న రైస్



మిల్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, ఎంపిపి గోసు మధు, ఎంపిడివో మహాలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు, వడ్డే నారాయణరావు, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరామ అక్షితలు ఇంటింటికి పంచిన భక్తులు

**వైరా, జనవరి04,ప్రభాతవార్త:** వైరా శ్రీకోదండ రామాలయంకు అయోధ్య నుండి రాములు వారి అక్షింతలు చేరుకున్నాయి. జనవరి1 నుండి 15 వరకు జట్లుగా విడిపోయి అక్షింతలు పంచే ప్రక్రియలో గురువారం నాడు



వార్డు వార్డులో ఇంటింటికి వెళ్లి శ్రీరాములు వారి అక్షింతలను దేవాలయం ఫోటోను అందించారు.



దేవాలయంలో భజన చేసి హనుమాన్‌చాలీసా జపించిన అనంతరం ఒకరికి ఒకరు అక్షింతలు తీసుకొని వెళ్లా పంచారు. మహిళా భక్తులు డ్రస్‌కోడ్‌తో బయల్దేరి శ్రీరామ జయరామ జయ రామ అంటూ 5వ వార్డు, 12వ వార్డులో గురువారం ఇంటింటికి అక్షింతలు అందించారు. ఇంట్లో అక్షింతలు తయారు చేసిన వాటిలో వీటిని కలిపి పూజా మందిరంలో ఉంచారు. ఈ కార్యక్రమంలో కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, రాజ్యలక్ష్మి, వజినేపల్లి సునీత, కొప్పురావూరి ఝాన్సి, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, మిట్టపల్లి మహాలక్ష్మి, రంగా సుశీల, మిట్టపల్లి కృష్ణవేణి, హనుమాన్



భక్తులు, శ్రీరామ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చటమే ప్రభుత్వ లక్ష్యం

## సమస్యల పరిష్కారమే నా ఏజెండా...పోడు సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా....

## ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజా పాలన గ్రామసభలే...!





**కారేపల్లి,జనవరి 4,, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీ పథకాల అమలుకు కార్యాచరణ రూపిందించి ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటమే ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ బుధవారం పేర్కొన్నారు. సింగరేణి మండలం ఎర్రపాడు విశ్వనాథపల్లి గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభకు ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత 10సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని రూ. 7లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిన ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. 100 రోజుల్లోనే అభయహస్తం పథకాలను అమలు చేస్తామని అన్నారు. త్వరలోనే గృహజ్యోతి కింద సోదరీమణులకు ప్రతి నెల 2,500లు అందజేసే ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

కాంగ్రెష్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని అన్నారు. ఇందిరమ్మ కుటుంబం ప్రాణత్యాగాలు చేసిందని, పదవులు కాదు...ప్రజా సేవే లక్ష్యంగా తమ బాధ్యతలు నిర్వహిస్తుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్రామాల వద్దకే పాలన తెచ్చామని, ఇదే ఇందరిమ్మ రాజ్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అభయహస్తం పతకాలు ఇస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ప్రధాన సమస్యలైన పోడు భూముల సాగుదారులకు పట్టాలిప్పిస్తామని తెలిపారు. ప్రజా సమస్యలు వాటి పరిష్కారమే నా ఏజెండాగా పనిచేస్తానని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందజేయడంలో అధికారులు సహకరించాలని, లేకపోతే నష్టపోతారన్నారు. క్రింద స్దాయిలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. సభ ప్రారంభమైన తర్వాత పలువురు మహిళలు ఎర్రబోడుకు అదనపు ఆర్టీసీ సర్వీసులు నడపాలని అడుగగా ఆర్టీసీ అధికారులతో సంప్రదిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి ఎస్సై పి రామారావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, బానోతు రామ్మూర్తి నాయక్, మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్, ఎర్రబోడు సర్పంచ్ కురసం సత్యనారాయణ, ఎంపీటీసీ శివరాత్రి పార్వతి, ధరావత్ వినోద్, తాజుద్దీన్, సొసైటీ డైరెక్టర్ హిరాలాల్, విశ్వనాథపల్లి సర్పంచ్ ఇందిరా జ్యోతి, కాంగ్రెస్ నాయకులు విష్ణువర్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## 12వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ



**వైరా, జనవరి04,ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో గురువారం ప్రజాపాలన దరఖాస్తులను ప్రజల నుండి అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేహాన్ని చదివి వినిపించారు. ఎక్కువ మంది మహిళలు మహాలక్ష్మి పధకానికి దరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ అసిస్టెంట్ మున్సిపాల్ ఇంచార్జి కమీషనర్ కరుణాకర్‌రెడ్డి, స్పెషలాఫీసర్ కస్తాల సత్యనారాయణ, అగ్రికల్చర్ ఆఫీసర్ పవన్ జయ, శాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**కారేపలి, జనవరి 4, ప్రభాతవార్త :** మండల పరిధజలోని టేకులగూడెం గిరిజనులకు కారేపల్లి పోలీసుల ఆద్వర్యంలో బుధవారం 200 రగ్గులను పంపిణీ చేశారు. వసుధ స్వచ్ఛంద సంస్థ సహకారంతో చలి తీవ్రతని దృష్టిలో పెట్టుకొని వృద్దులైన గిరిజనులకు ఎస్సై పుష్పాల రామారావు చేతుల మీదుగా రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ.... వివిధ స్వచ్ఛంద సంస్ధల సహకారంతో అటవి ప్రాంతంలో నివాసముండే గిరిజనులకీ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రగ్గులు అందిస్తున్నామని తెలిపారు. మానవతా దృక్పదంతో ప్రతి ఒక్కరూ తమతోటి వారికి సహాయ పడాలని సూచిస్తూ.... వలస కూలీలు ఏ ప్రాంతంలో ఉన్న వారికి సహాయ సహాకారాలు అందించడానికి ముందుంటామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురబాక అనసూర్య, గ్రామ పెద్దలు గుమ్మడి సందీప్, గుమ్మడి సమ్మయ్య, గుమ్మడి పాపారావు, బిక్కసాని భాస్కర్‌రావు, గుమ్మడి ఎర్రయ్య, గొగ్గుల రామారావు, ముక్తి ప్రకాష్, కృష్ణ, దోమల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో సైన్స్ ఫెయిర్





**కల్లూరు, జనవరి 4, ప్రభాతవార్త**

కల్లూరులోని గురుకుల కళాశాలలో గురువారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు .జన్యు ఫౌండేషన్ ట్రిస్టల్ ఆధ్వర్యంలో బోధన, అభ్యసన పరికరాల ద్వారా తరగతి గదిలో కృత్యముల ద్వారా నేర్చుకున్నటువంటి సైన్స్, గణిత అంశాలను విద్యార్థులు ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు కృషి వలన వారిలో ఉన్న సృజనాత్మకత పట చిత్రీకరణ నైపుణ్యం పటాలలోని భాగాలు గుర్తించడం, గుర్తించిన విషయాలను విజ్ఞప్తి ఉంచుకోవడం మొదలగు విషయాలను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోగలరని పట్టణ సామర్థ్యం వారిలో పెరుగుతుందని, సైన్స్, గణితాంశాలను ఆడుతూ పాడుతూ ఎటువంటి, ఒత్తిడి లేకుండా సమీక్ష చేసుకోవడం అనేది జరుగుతుందని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీలత వివరించారు.

# గ్రామ సభలకు అనూహ్య స్పందన

## - దరఖాస్తుల వెల్లువ

**తల్లాడ, జనవరి 4, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పినపాక, మల్లారం, రేజర్ల, వెంగన్నపేట గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలకు ప్రజల నుండి స్పందన కనిపించింది. కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి ఆరు గ్యారెంటీల పథకాలకు పెద్ద ఎత్తున దరఖాస్తులు రాగా మండల స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయస్వామి, తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి ఏర్పాట్లు చేశారు. సర్పంచ్‌లు కొమ్మినేని విద్యాసాగర్, డి. స్వరాజ్యం, బి.ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన గ్రామ సభల్లో అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన దరఖాస్తుల్లోనే ఆరు గ్యారంటీ పథకాలను నమోదు చేసుకోవాలని ఈ నెలాఖరు నాటికి మిగిలిన వారు గ్రామపంచాయితీ కార్యదర్శులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య, ఆరోగ్య సిబ్బంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ యండి. తాజుద్దీన్, గిర్దావర్లు యం. భాస్కర్, శ్రీనివాసాచారి, ఎఎస్ఓ తిరుపతిరావు, మల్లవరం ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, అయినాల రామలింగేశ్వరరావు, కటికి కిరణ్, ఎంపిటిసి కటికి భారతమ్మ, ఏఈలు అశోక్, ఆయేషా, ఏఈఓలు శివ, త్రివేణి, నాగుల్‌మీరా, అనుమోలు బుద్దిసాగర్, సూపర్‌వైజర్ కొత్త పెద్ద పుల్లయ్య, కార్యదర్శులు సురేష్, ఎజాజ్, సుధారాణి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.







# సత్తుపల్లి వార్త



## పుల్లయ్య బంజర్‌కు చేరుకున్న అయోధ్య అక్షితలు



**కల్లూరు, జనవరి 4, ప్రభాతవార్త**

అయోధ్య నుండి బయలుదేరిన తలంబ్రాలు గురువారం కల్లూరు మండల పరిధిలోని గ్రామపంచాయితీకి చేరుకున్నాయి. భక్తులు ఊరేగింపుగా రామాలయం దగ్గరకు తీసుకెళ్ళి అక్కడ రామాలయంలో పూజ చేసి, ఊరు మొత్తం ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తలంబ్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బుర్రి వెంకట రామయ్య, అబ్బూరు శ్రీధర్‌రావు, బుర్రి చిన్న వీరయ్య, మాడిశెట్టి శ్రీనివాసరావు, కాకిత ఫణి, వంగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలు తీర్చేందుకే పాలన



**కల్లూరు, జనవరి 4, ప్రభాతవార్త**

ప్రజల కష్టాలు తీర్చేందుకే పాలన కార్యక్రమం నూతన ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. గురువారం కల్లూరు మండల పరిధిలోని హనుమతండా గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. ఈ సందర్భంగా 9 మందికి తొమ్మిది లక్షలు విలువ చేసే కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ నాయక్, తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కల్లూరు, జనవరి 4, ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నకోరుకొండి పంచాయితీ దారుకాబంజర్ గ్రామంలో గురువారం మందడపు నాగేశ్వరరావు, రాచకొండ సత్యనారాయణలు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను గురువారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి, వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నామా రాధమ్మ, సొసైటీ అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, గ్రామ గౌరవ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎంపిటిసి జిల్లెళ్ళ మార్తమ్మ, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ, తోట కనకారావు, కొరకొప్పు ప్రసాద్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధరఖాస్తులను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



**కామేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ మయాంక్‌సింగ్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో ప్రజల నుండి స్వీకరించిన ధరఖాస్తులను పరిశీలించారు.పలు సలహాలు, సూచనలు చేశారు.స్వీకరించిన ధరఖాస్తులను సమగ్రంగా పటిష్టంగా అన్‌లైన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, మండల పరిషత్ ఇన్‌చార్జ్ పర్యవేక్షకులు మైలవరపు సాంబశివరావు, మండల పరిషత్‌కు చెందిన రాజు,కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసాయినాథుని మందిరంలో అన్నదానం

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీసాయినాథుని వారి మందిరంలో నూతన సంవత్సరం తొలి గురువారంను పురస్కరించుకుని ప్రతి ఏటా జరిపే లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల అధినేత, శ్రీసాయిబాబా సేవా సమితి ఆలయ మాజీ అధ్యక్షులు అయిన మాగంటి సూర్యం జ్ఞాపకార్థం వారి కుమారులు మాగంటి ప్రసాద్‌బాబు, మాగంటి రమేష్‌బాబులు కలిసి అన్నప్రసాద ం ఏర్పాటు చేశారు. ముందుగా ఉదయం బాబా వారికి అభిషేకం, అర్చనలు జరిపారు. స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి పాడారు.

## రామకృష్టాపురంలో స్వామి వారి అక్షితలు పంపిణీ

**కామేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం రామకృష్టాపురం గ్రామంలో అయోధ్య సీతారాముల ప్రాణ ప్రతిష్టకు సంబంధించిన స్వామివారి అక్షింతలను పంపిణీ చేశారు.ఈ అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాపర్తి వెంకటాచారి, నాగబండి హన్మంతరావు,పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య, వెగ్గళం, సుజాత, అమిరినేని హైమావతి, దూదిపాల జానకి, అమిరినేని చిట్టెమ్మ, కొమ్మినేని సంధ్యారాణి, ఏపూరి అనిత, కాపర్తి విజయలక్ష్మీ, రాము తదితరులు పాల్గొన్నారు.



# పత్తి రైతులను మోసం చేస్తే సహించేది లేదు

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్



ఖమ్మం రూరల్, జనవరి 04, ప్రభాతవార్త

పత్తి రైతులను మోసం చేస్తే సహించేది లేదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై రైతుల వద్ద నుంచి క్వింటాల్‌కు 5 నుంచి 15 కేజీల తరుగు తీస్తున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో బిజెపి కిసాన్ మోర్చా బిజెపి జిల్లా నాయకులతో కలిసి పొన్నెకల్లు సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి సందర్శించిన కొండపల్లి శ్రీధర్ రెడ్డి కొనుగోలును పరిశీలించి అక్కడ రైతులతోని మాట్లాడారు. అనేక మంది రైతులు అకారణంగా తమ పత్తిలో క్వింటాకు 5 నుంచి 15 కేజీలు తరుగు తీస్తున్నారని వాపోయారు. అక్కడి నుంచి సిసిఐ బయ్యర్‌తో మాట్లాడిన కొండపల్లి శ్రీధర్ రెడ్డి వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే రైతుల పక్షాన ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలని సదుద్దేశంతో సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తూ రైతుకు అండగా నిలబడిందని, మిల్లర్లతో కుమ్మక్కై సిసిఐ అధికారులు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విషయంపై అధికారులు కూడా ఫిర్యాదు చేస్తామని చెప్పారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని సిసిఐ మద్దతు ధర రైతుల హక్కని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్ నాయక్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వర్లు, బిజెపి కిసాన్‌మోర్చా నాయకులు బోళ్ల భిక్షపతి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, బిజెపి సీనియర్ నాయకులు వీరెల్లి లక్ష్మయ్య, బిజెపి తిరుమలాయపాలెం మండలాధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

# విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : రవికుమార్



నేలకొండపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:

అర్హులైన చేతి వృత్తిదారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి నందు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కోసం ఆయన లబ్ధిదారులతో కల్సి ధరఖాస్తులను ఆన్‌లైన్ చేయించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూ గత సెప్టెంబర్ 17వ తేదీన విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ పథకాన్ని ప్రారంభించారని ఆయన చెప్పారు. చేతి వృత్తిదారులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకంను ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. చేతి వృత్తిదారులలోని నైపుణ్యంను వెలుగులోకి తెచ్చి వారి ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్ సదుపాయం కల్పించి, ఉపాధి అవకాశాలను కల్గించి ఆదాయం పెంచేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. చేతి వృత్తిదారులు అందరు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజెపి జిల్లా నాయకుడు కోటి హనుమంతరావు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు సూరేపల్లి జ్ఞానరత్నం, పాగర్తి సుధాకర్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు మన్నె రాధాకృష్ణ, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజేపి నాయకులు బాజా రామకృష్ణ, కందికొండ రమణ, కందరబోయిన గోపి, అల్లు కృష్ణారావు, వేణుబాబు, తంగెళ్ళ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

## అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్



కామేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:

ప్రజా పాలన గ్రామ సభలలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించేటప్పుడు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కోరారు. గురువారం కామేపల్లి మండల పరిధిలోని గోవిందాల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభను పరిశీలించారు. ధరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలు తీసుకొచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అదే విధంగా మండల పరిధిలోని కొత్త లింగాల, పొన్నెకల్ పంచాయితీల్లో కూడా ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించి ప్రజల నుండి అధికారులు ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సీహెచ్ సుధాకర్, ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ జి.రవికుమార్, ఏపీఎం కె.నగేందర్ బాబు, ఏవో బి.తారాదేవి, ఏపివో ఏ.శ్రీరాణి, సర్పంచ్ బి.రవి, పంచాయితీ కార్యదర్శులు విజయ, రవి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

కామేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త: కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామ యూత్ అధ్యక్షులు గండు సాగర్ వివాహ వేడుకకు గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్‌రెడ్డి శ్రీ చరణ్‌రెడ్డి గురువారం హాజరైయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, జిల్లా, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాలు శ్రేణులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోండి



నేలకొండపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్ బివి రమణ వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ధరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు. గురువారం గువ్వలగూడెం, ముజ్జుగూడెం, సుర్దేపల్లి, రామచంద్రాపురం గ్రామాలలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలకు విశేష స్పందన లభించింది. ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులు ధరఖాస్తులను అధికారులకు అందచేసారు. లబ్ధిదారుల నుంచి వచ్చే ధరఖాస్తులను స్వీకరించేందుకు గాను ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ జి.అనురాధబాయి, గ్రామ సర్పంచ్‌లు ఉన్నం బ్రహ్మయ్య, లంకెల శ్యామల, వంగూరి వెంకటేశ్వర్లు, తోళ్ళ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు బి.రవికుమార్, పి.సతీష్, నాగరాజు, ఎస్.రవి, వివిధ గ్రామాల ప్రముఖులు శాఖమూరి రమేష్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కడియాల శ్రీనివాసరావు, రామారావు, కొమ్మూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సభలను ఆకస్మికంగా సందర్శించిన అధికారులు



కారేపల్లి,జనవరి 4, ప్రభాతవార్త :

సింగరేణి మండలంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలను బుధవారం జిల్లా అధికారులు ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరు సమీక్షించారు. ప్రజలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరి వద్ద నుండి ధరఖాస్తు ఫారంలను తీసుకుని రశీదు తప్పనిసరిగా ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 6గ్యారంటీలు అమలు కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామ సభలలో భాగంగా కారేపల్లి మండల పరిధిలోని గుంపెళ్ళగూడెంలో జరిగిన గ్రామ సభను జిల్లా జాయింట్ కలెక్టర్ వి మధుసూదన్‌నాయక్, విశ్వనాథపల్లిలో జరిగిన గ్రామ సభకు డీఆర్డీఏ పీడీ విద్యాచందనలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు గ్రామ సభకు వచ్చిన ప్రజల ధరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ధరఖాస్తులలో అంశాలే కాకుండా ఇతర సమస్యలు ఏవైనా ఉంటే తెల్ల కాగితంపై రాసి, ప్రత్యేక కౌంటర్‌లలో ఇవ్వాలని సూచించారు. అనంతరం రిజిస్టర్లను పరిశీలించి, వాటికి సంబంధించి పలు సూచనలు చేశారు. అదే విధంగా మండల పరిధిలోని కొత్తతండా, వాటి మీద గుంపు గ్రామాలలో సైతం ప్రజా పాలన సభలు నిర్వహించారు. ఆయా గ్రామ సభలలో సర్పంచులు హలావత్ ఇందిరా జ్యోతి, గుగులోత్ రాములు, తేజావత్ మంగమ్మ, బానోత్ శంకర్, పంచాయితీ కార్యదర్శులు సీమశ్రీ, నరేష్‌నాయక్, వెంకటేశ్‌సింగ్‌నాయక్, రాఘవేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రూ.1.62 కోట్లు విలువైన 650 కేజీల గంజాయి పట్టివేత

- లారీతో పాటు గంజాయి, ఇద్దరు నిందితుల అరెస్టు
- వివరాలు వెల్లడించిన కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్



**లక్ష్మీదేవిపల్లి, జనవరి 4 – ప్రభాతవార్త:**
అక్రమంగా తరలిస్తున్న నిషేదిత 650 కేజీల గంజాయిని తరలిస్తున్న లారీని లక్ష్మీదేవిపల్లి పోలీసులు పట్టుకున్నారు. గురువారం ఉదయం 9 గంటల సమయంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై తన సిబ్బందితో రేగళ్ల క్రాస్‌రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక టాటా లారీ బేరింగ్ నంబర్ ఆర్‌జే 21 జీబీ 5297 నంబర్ గల లారీ గంజాయి తీసుకొని పోతుండగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ వివరాలు వెల్లడించారు. రాజస్తాన్ రాష్ట్రం బికనీర్ జిల్లా నోఖా ప్రాంతానికి చెందిన ఏ1 ముద్దాయి ఓంప్రకాష్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏ4, ఏ5 నిందితులు పరారీలో ఉండగా, ఏ2 ముద్దాయిగా రాజస్తాన్ రాష్ట్రం నాగూర్ జిల్లా ఆలాయి గ్రామానికి చెందిన సుందర్‌రామ్ లారీ డ్రైవర్, ఓనర్, అదే ప్రాంతానికి చెందిన సురేష్ క్లీనర్‌లు పట్టుబడ్డారు. అయితే లారీ డ్రైవర్ సుందర్‌రాం, క్లీనర్ సురేష్‌లు ఇద్దరు కలిసి గత నెల 22వ తేదీన మూంగ్‌దాల్ లారీలో లోడ్ చేసుకొని నాగూర్ నుంచి రాజమండ్రికి బయలుదేరి 28వ తేదీన సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో రాజమండ్రిలో మూంగ్‌దాల్ అన్‌లోడ్ చేసి తర్వాత ఓం ప్రకాష్ చెప్పిన విధంగా గంజాయి తీసుకొని వెళ్దామనుకొని డిసెంబర్ 31వ తేదీన రాజమండ్రి నుంచి చింతూరుకు బయల్దేరి రాత్రి 8 గంటల సమయంలో చింతూరుకు దగ్గరగా అటవీ ప్రాంతానికి వచ్చి ఓం ప్రకాష్‌కు ఫోన్ చేయగా గంజాయి రావడం కోసం రెండు రోజులు పడుతుంది, అక్కడే ఉండమని చెప్పారు. తాము రెండు రోజులుగా అక్కడే ఊరి చివరన మా లారీ పెట్టుకొని ఉన్నామని, ఈ నెల 3వ తేదీ నాడు మేము మరలా ఓం ప్రకాష్‌కు ఫోన్ చేయగా, కొదినద సేపటికి ఓం ప్రకాష్‌ని తెలిసిన ఇద్దరు వ్యక్తులు మా వద్దకు వచ్చి మమ్మల్ని లారీతో సహా కొంతదూరం వరకు అటవీ ప్రాంతం లోపలికి తీసుకొని వెళ్లి అక్కడ తమ లారీలోకి మేము ముందుగానే గంజాయి ఎవరికీ కనపడకుండా ఉండటం కోసం తయారు చేయించిన భాగంలోకి సుమారు 650 కేజీలు గంజాయిని రూ.8 లక్షలకు కొనుక్కొని లోడ్ చేసుకొని రాజస్తాన్‌కి 3వ తేదీ రాత్రి 11 గంటలకు బయల్దేరారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.1,62,50,000 కోట్లు ఉంటుందని చెప్పారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

- స్నేహపూర్వక వాతావరణంలో ఆటలు ఆడాలి
- ప్రారంభించిన ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, మాలోత్ రాందాస్ నాయక్
- పాల్గొన్న కలెక్టర్ ప్రియాంక, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

**పాల్వంచ, జనవరి 4 – ప్రభాతవార్త:**



క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహద పడతాయని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌లు అన్నారు. కిన్నెరసాని క్రీడా పాఠశాల ప్రాంగణంలో గురువారం గిరిజన ఆశ్రమ పాఠశాలల రాష్ట్రస్థాయి బాలబాలికల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్‌లు ఈ క్రీడా పోటీలను సందర్శించి పరిశీలించారు. క్రీడల్లో గెలుపోటములు సహజం అని, ఓటమి అంటే ముందు రోజుల్లో గెలుపునకు ఒక మెట్టు అని అన్నారు. క్రీడా స్ఫూర్తితో అందరూ స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలు ఆడాలని అన్నారు. మొదటగా ఆరు జోన్ల నుంచి విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఆర్చరీ, అథ్లెటిక్స్ విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిన్నెరసాని సర్పంచి, ఎంపీటీసీ సభ్యురాలు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు మణెమ్మ, ఏసీఎంవో టి.రమణయ్య, జీసీడీవో అలివేలు మంగతాయారు. బొల్లి గోపాలరావు, ఏఎస్‌వోలు వెంకటనారాయణ, నాగేశ్వరరావు, రాంబాబు, నెహ్రు, ఏటీడీవోలు చంద్రమోహన్, జహీరుద్దీన్, నరసింహారావు, రూపాదేవి, హెచ్‌ఎం చందు, బుచ్చిరాములు, భద్రు, నామ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.
జిల్లా కు సమాచార శాఖ ఏ.డి ఆఫీస్ మంజూరు



## ప్రజల సమస్యల పరిష్కారంలో 'వార్త'కు ప్రత్యేక స్థానం

- నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**కొత్తగూడెం, జనవరి 4 – ప్రభాతవార్త:**
ప్రజల సమస్యల పరిష్కారంలో 'వార్తా' పత్రిక ప్రత్యేక స్థానం సంపాదించుకుందని, 'వార్తా' లో వస్తున్న కథనాల ద్వారా ఎన్నో సమస్యలు మా దృష్టికి వస్తున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. పత్రికా రంగంలో 'వార్తా' తెలుగు దినపత్రిక తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకొని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉందని అన్నారు. తమ కలం ద్వారా ప్రజల సమస్యలను బయటికి తీసి అధికారులు, ప్రభుత్వం ధృష్టికి తీసుకొచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న విలేఖరుల సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, చుంచుపల్లి రిపోర్టర్ జాన్సన్ (బాబు), జూలూరుపాడు రిపోర్టర్ పెండ్యాల భాస్కర్ పాల్వంచ క్రైం రిపోర్టర్ సయ్యద్ వలీబాబా తదితరులు పాల్గొన్నారు.

# 'వార్త' పత్రిక ఒక సంచలనం



- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా జడ్జి పాటిల్ వసంత్

**కొత్తగూడెం, జనవరి 4 – ప్రభాతవార్త:**
ప్రజల సమస్యల పరిష్కారానికి, అవినీతి, అక్రమాలను బట్టబయలు చేస్తూ వార్తా పత్రిక ఒక సంచలనం సృష్టిస్తుందని కొత్తగూడెం జిల్లా జడ్జి పాటిల్ వసంత్ అన్నారు. 2024 నూతన సంవత్సరానికి సంబంధించిన వార్తా దినపత్రిక ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం కోర్టులోని తన ఛాంబర్‌లో ఆయన ఆవిష్కరించారు. నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్న వార్తా పత్రిక రానున్న రోజుల్లో మరింత ముందుకు సాగాలని అన్నారు. విలేఖరులు నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ వారి సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. తాను కూడా వార్తా పత్రికను చదువుతానని అన్నారు. అందులో వచ్చే వార్తలు, కథనాలు చాలా బాగున్నా యన్నారు. వార్తాపత్రిక యాజమాన్యానికి, విలేఖరులకు ఈ సందర్భంగా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాధాకృష్ణ, న్యాయవాదులు గాజుల రాంమూర్తి, చిరంజీవిరావు, లక్కినేని సత్యనారాయణ, సాకా రామకృష్ణ, జిల్లా జుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామిశెట్టి రమేష్, వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, చుంచుపల్లి రిపోర్టర్ జాన్సన్ (బాబు), జూలూరుపాడు రిపోర్టర్ పెండ్యాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు సమాచార శాఖ ఏ.డి ఆఫీస్ మంజూరు

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**ఖమ్మం, ప్రభాతవార్త**
: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా కు సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయాన్ని మంజూరు చేసింది. రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రతినిధులు గురువారం సాయంత్రం హైదరాబాదులోకలిసిన కలిసిన సందర్భంలో ఈ విషయాన్ని మంత్రి వెల్లడించారు. ఐజెయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, జాతీయ కార్యదర్శి వై. నరేంద్రరెడ్డి, టియుడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు విరాక్‌అలీ, కె.రాంనారాయణ తదితరులు సమాచార శాఖ మంత్రి పొంగులేటిని కలిసిన సందర్భంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. రెండు రోజుల క్రితం ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టి యు డబ్ల్యూ జె ఐజేయు జిల్లా నేతలు చేసిన విజ్ఞప్తికి స్పందించిన పొంగులేటి పక్షం రోజులో ఏ.డీ కార్యాలయం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చిన మూడు రోజులకే కార్యరూపంలోకి తీసుకొచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఖమ్మం జిల్లా కేంద్రంగా ఏ.డి కార్యాలయం ఉండేది .తెలంగాణ విభజన తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటుతో ఖమ్మం ఏ.డి కార్యాలయం సూర్యాపేట జిల్లాకు తరలి వెళ్ళిన విషయం తెలిసిందే.ఏ.డి ఆఫీస్ మంజూరుతో జిల్లా కు అదనంగా రెండు ఏపీఆర్ఓ పోస్టులు, మూడు పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టులు, ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక టైపిస్టు, ఒక రికార్డు అసిస్టెంట్ పోస్టులు రానున్నాయి ఖమ్మంకు ఏ.డి కార్యాలయం మంజూరి పట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మంజిల్లా శాఖ హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలియజేసింది.